ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. M 548 ఉదయం * * TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/12/82

సంపుటి 9 సంచిక 166 విజయవాడ, డిసెంబర్ 18, 1968 బుధవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా ఉ.పై.	పోస్టు ద్వారా ఉ.పై
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334 విజయవాడ-2.

మీ కుటుంబంలో అందరికీ కావలసిన అన్నిరకముల వస్త్రములకు.....

మెహర్ క్లాత్ షాపు
ఏలూరురోడ్ విజయవాడ-2.
ఫోన్ 4134 & 5948

కేంద్రం రేట్లతో సమానంగా రాష్ట్రోద్యోగులకు కరవుభత్యం

త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం ప్రకటన

ఇంటిఅద్దె అలవెన్సు రూపంలో 20 రూపాయలు చెల్లించడానికి అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 17—

రాష్ట్ర ప్రభుత్వం తన 4.5 లక్షల మంది ఉద్యోగులకు చెల్లించే కరవుభత్యాన్ని కేంద్ర ప్రభుత్వం రేట్లతో సమానంగా పెంచుతూ త్వరలోనే ప్రకటన చేయగలదని నే డిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఉద్యోగుల ప్రతినిధులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వేతనాల సవరణ విషయమై కమిషన్ చేసిన సిఫారసులపై చర్చలు జరిగాయి. కరవుభత్యాన్ని పెంచే విషయాన్ని గురించి కూడా సంప్రతింపులు జరిగాయి

ఇంటి అద్దె అలవెన్సుగా 20 రూపాయలను చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించినట్టు తెలుస్తున్నది.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం కరవుభత్యం రేట్లమధ్య అరునుంచి పది రూపాయల వరకు తేడా కలదు.

కరవుభత్యం పెంపుదల సమేతంగా అదనపు సౌకర్యాల రూపంలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు మొత్తం తొమ్మిదికోట్ల రూపాయల వరకు లభించగలదని భావిస్తున్నారు.

లోకంతీరు

"ఎందుకురా, సినిమా బొమ్మలన్నీ అలా కత్తిరిస్తున్నావ్?"

"సెన్సార్ షిప్ కఠినం చేస్తారట. మళ్ళీ ఇలాంటి బొమ్మలు దొరుకుతాయో లేదో నని—"

మద్రాసులో కేరళ ఉగ్రవాది అరెస్టు

మద్రాసు, డిసెంబర్ 17—కేరళలో ఉగ్రవాదులు తెల్లిచేరి పోలీసు స్టేషన్‌పై చేసిన దాడితో సంబంధం వున్నదని ఆరోపించిన కె.పి. నారాయణన్‌ను నిన్న రాత్రి ఇక్కడ ఒక హోటల్‌లో మద్రాసు పోలీసులు అరెస్టు చేశారు.

నక్సలైట్ల నాయకులైన కుమారి అజిత, ఫిలిప్ ప్రసాద్‌లను ప్రముఖ మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. వి. కున్హి రామన్ కారికట్‌పట్-జైలులో కలుసుకున్నారు



ఖడక్‌వాస్లాలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీలో జరిగిన విన్యాసాలలో డివిజనల్ కేడెట్ కెప్టెన్ అశ్వనికుమార్ చౌధురికి కాంస్య పతాకాన్ని బహూకరిస్తున్న రక్షణ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్

మద్రాసు రాష్ట్రానికి తుపాను సూచన

మద్రాసు, డిసెంబర్ 17— బంగాళాఖాతంలో ఏర్పాడిన పెను తుపాను నేటి ఉదయం 8.30 గంటలకు నాగపట్టణానికి 120 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై వున్నది. అది పశ్చిమంగా పయనించి వచ్చే 12 గంటలలో తీరాన్ని తాకవచ్చునని తెలుస్తున్నది.

దీని ఫలితంగా మద్రాసు రాష్ట్రంలోని పెక్కు జిల్లాలలో భారీ వర్షాలతో పాటు పెనుగాలులు వీచే సూచనలున్నట్టు వాతావరణ పరిశోధన శాఖ విడుదలచేసిన ప్రకటన పేర్కొనుచున్నది.

విమాన ప్రయాణాలలో ఆలస్యం

మద్రాసు, డిసెంబర్ 17—బొంబాయి నుంచి ఇక్కడకు వచ్చే కారణంగా విమానం వాతావరణం మూలంగా బెంగుళూరు మీదుగా తిరిగి రావడంవల్ల ఇక్కడకు నాలుగు గంటలు ఆలస్యంగా చేరింది. ఇక్కడ నుంచి రోజుకు గంటలకు ఢిల్లీకి బయలుదేరవలసిన విమానం 12.35 కు బయలుదేరింది. మద్రాసు, కలకత్తా విమానం కూడా ఆలస్యంగానే చేరింది.

ఆంధ్ర ప్రభుత్వం తిరిగి చెల్లించవలసిన ఋణాలు

వసూలు నిబంధనల మార్పుకు కేంద్రం అంగీకరించినట్టు రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ డిసెంబర్ 17—

ఆంధ్రప్రదేశ్‌నుంచి ఈ ఏడాది రాబట్టుకోవలసిన ఋణాల తిరిగి చెల్లింపుల షరతులను మార్చడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది

కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు రాజ్యసభలో ఈ విషయం శ్రీ ఎం. వి. భద్రదంకు లిఖితపూర్వకంగా తెలియజేశారు.

ఈ ఏడాది రాబట్టుకొనవలసిన ఋణాలను వచ్చే రెండేళ్ళలో వసూలు చేస్తారు.

ఈ ఏడాది రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి గత సంవత్సరంలో వున్నంత వుండే విధంగా చేయడానికి, గత్యంతరం చేసిన కొన్ని అడ్‌హాక్ ఋణాల విషయంలో తిరిగి చెల్లింపులను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

తీన్‌మూర్తి భవన్‌కు ప్రధాని నివాసం మార్పిడి

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నివాసం తీన్‌మూర్తి భవనంలోనికి మార్చడానికి వీలుగా, తీన్‌మూర్తి భవన్‌లోని నెహ్రూ మ్యూజియంను మరొక అనువైన స్థలానికి తరలించాలని నేడు రాజ్యసభలో ఎలుపుడు కాంగ్రెసు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

నెహ్రూ మ్యూజియంకు అనువైన భవనం లభించగానే తీన్‌మూర్తి భవన్‌లోనికి ప్రధాని మారగలరని గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు హామీ నిచ్చారు.

తీన్‌మూర్తి భవనం చాలా పెద్దదని, అందువల్ల దానిని అనుపయోగిగా ఎందుకు వినియోగించరాదని ఎలుపుడు సభ్యులు ప్రశ్నించగా, తీన్‌మూర్తి భవనం ఏమంత పెద్దదిగా తాను భావించడం లేదని, ప్రధానికి అంత భవనం అవసరమని మంత్రి చెప్పారు.

ప్రధాని నివాసం తీన్‌మూర్తి భవన్‌లోనికి మార్పు చేయాలని ప్రభుత్వం "గట్టిగా నిర్ణయం" గైకొన్నట్టు శ్రీ జగన్నాథరావు చెప్పారు.

శ్రీ చెన్నారెడ్డి మత ప్రచారం

ఎన్నికలలో చేసినట్టు సుప్రీంకోర్టు తీర్పులో వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 17— మాజీ కేంద్ర ఉక్కుశాఖ మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి గత సాధారణ ఎన్నికలలో మతాతీతమైన రెచ్చగొట్టారని, తద్వారా ఆయన అవినీతి పద్ధతికి పాల్పడ్డారని సుప్రీంకోర్టు నేడు తన తీర్పులో తెలియజేసింది.

ఆయన ఎన్నిక చెల్లదని ఆంధ్ర హైకోర్టు యిచ్చిన తీర్పుపై డాక్టర్ చెన్నారెడ్డి చేసిన అప్పీల్‌పై యిచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు ఈ విషయం తెలియజేసింది. ఆయన అప్పీలును గత నెలలో తోసివేస్తూ తమ తీర్పును తర్వాత ప్రకటిస్తామని సుప్రీంకోర్టు తెలియజేసింది.

జోర్డాన్‌పై ఇజ్రాయెల్ విమానాల దాడి

టెల్‌అవీవ్, డిసెంబర్ 17— ఇజ్రాయెల్ యుద్ధవిమానాలు నేడు జోర్డాన్‌లో ప్రవేశించి అరబ్ గెరిల్లాల స్థావరాలపై దాడిచేసినట్టు తెలుస్తున్నది.

అరబ్ గెరిల్లాల స్థావరం నుంచి రాకెట్లను యుద్ధవిరమణ శ్రేణిపైగా ప్రయోగించడంవల్ల, ఇజ్రాయెల్ ఈ చర్య గైకొన్నది.

గెలీలీకి దక్షిణంగా 30మైళ్ళ దూరంలో పోలీసు గస్తీదళంపై కాల్పులు జరిగిన సందర్భంలో పెక్కు విమానాలను రంగంలోకి ప్రవేశపెట్టినట్టు తెలుస్తున్నది.

26 న ప్రధాని ఇందిర వారణాసి రాక

వారణాసి, డిసెంబర్ 17— కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ నెల 26 వ తేదీన ఇక్కడకు వస్తారు. ఇక్కడ ఆమె రెండు రోజులుంటారు.

బిర్లా భవన్‌లో కొంత ప్రభుత్వం స్వాధీనం

లోకసభలో మంత్రి జగన్నాథరావు ప్రకటన

న్యూఢిల్లీ; డిసెంబర్ 17—

మహాత్మాగాంధి హత్యగావింపబడిన ప్రదేశాన్ని స్వాధీనం చేసుకొనే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు నేడు లోకసభలో వెల్లడించారు.

అయితే మంత్రి చేసిన ప్రకటనపట్ల సభ్యులు అసంతృప్తి వెలిబుచ్చారు.

బిర్లా భవనాన్ని జాతీయ మ్యూజియంగా మార్పు చేయాలని కోరుతూ నిరవధిక నిరశన దీక్ష సాగిస్తున్న కాంగ్రెసు సభ్యుడు శ్రీ శశిభూషణ్‌ను లోకసభలోని అన్ని వర్గాల సభ్యులు అభినందించారు.

తుపాకీ కాల్పులు జరపబడిన ప్రదేశంలోనే మహాత్మా గాంధి మరణించారని మంత్రి చేసిన ప్రకటనను శ్రీ ఎ. ఎస్. అరగ్ (పి. ఎస్. పి.), శ్రీ అమ్బుకొనహాత (కాంగ్రెసు), శ్రీ నావల్ కిషోర్‌శర్మ (కాంగ్రెసు) సవాల్ చేశారు.

ఈ అంశంపై ఎలుపుడు సభ్యులు అనేక అనుబంధపు ప్రశ్నలు వేయడం జరిగింది.

మహాత్మా గాంధి బిర్లా భవనం ప్రధాన భవనాల ప్రక్కనే మరణించారో లేదో, మహాత్మా గాంధీపై కాల్పులు జరిగిన సమయంలో అక్కడవున్న కాంగ్రెసు సభ్యుడు శ్రీ కమలనయన్ బజాజ్‌ను అడిగి తెలుసుకోవాలని స్పీకర్‌కు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ విజ్ఞప్తి చేశారు. శ్రీ బజాజ్ వెంటనే లేచి ఏదో చెప్పబోగా, స్పీకర్ అందుకు అనుమతించలేదు.

గాంధీజీ బిర్లాభవనం లోపల మరణించిన విషయం ప్రపంచంలో అందరికీ తెలుసునని శ్రీ హిరేన్ ముఖర్జీ (మితవాద కమ్యూనిస్టు) పేర్కొన్నారు. ఈ సత్యం ప్రభుత్వానికి కూడా విధిగా తెలిసి వుండాలని ఆయన అన్నారు.

గాంధీజీ తుపాకీ కాల్పులకు గురైన చోటనే మరణించినట్టు తమకు తెలిసినదని, అందువల్ల మొత్తం బిర్లా భవనాన్ని స్వాధీనం చేసుకొనాలనే కోర్కె అర్థరహితమైనదని మంత్రి శ్రీ జగన్నాథరావు లోకసభకు స్పష్టంచేశారు.

ప్రభుత్వాన్ని నిద్ర మంచి మేల్కొలపడానికి, శ్రీ శశిభూషణ్ నిరశనదీక్ష ప్రారంభించడంవల్ల శ్రీ శ్రీధరన్ హర్షం వెలిబుచ్చారు. గాంధీజీకి సముచిత స్మారకచిహ్నం నిర్మించడంలో ప్రభుత్వం విఫలంకావడం లజ్జాకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.

శ్రీ శశిభూషణ్ "ధైర్యసాహసాలు మూర్తీభవించిన వ్యక్తి" అని శ్రీ నహాత అభివర్ణించారు.

పోలీసులపై నక్సలైట్స్ కాల్పులు

తన్నేరు, డిసెంబర్ 17— అరలం అడవులలో నక్సలైట్స్ కోసం అన్వేషిస్తున్న ఒక పోలీసు బృందంపై నిన్న తెల్లవారుఝామున నక్సలైట్స్ దొంగచాటుగా కాల్పులు జరిపినట్టు ఇక్కడకు అధికారికంగా తెలియవచ్చింది. ఈ సంఘటన అక్కడకు 40 మైళ్ళ దూరంలో జరిగింది.

పోలీసు బృందానికి మార్గం చూపుతున్న ఒక వ్యక్తికి ఈ సంఘటనలో బుల్లెట్ గాయాలు తగలగా అసుపత్రిలో చేర్చారు.

అడవిలోని ఒక ఇంటిలో నక్సలైట్స్ దాగుకొన్నారని సమాచారం అందగానే పోలీసు బృందం అక్కడకు వెళ్ళి తలుపు తీయవలసిందిగా లోపల నివసిస్తున్నవారిని కోరారు.

అయితేవారికి లోపలనుంచి తుపాకుల కాల్పులతో సమాధానం వచ్చింది. లోపల నుంచి నక్సలైట్స్‌అరుపులు కాల్చారు, పోలీసులు తిరిగి కాల్పులు జరపకుండా మాటున బొంచివుండి, తెల్లవారగానే ఇంటిని చుట్టుముట్టారు. ఈ వ్యవహారం ఎట్టి ప్రతిఘటన లేకుండానే విద్రోహులు రాలిపోయారు.

ఆ ఇంటినుంచి నలుగురు వ్యక్తులను అరెస్టుచేసి నాలుగు తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పొగాకు వ్యవహారాల మండలి ఏర్పాటు

శ్రీ దినేష్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17—

దేశంలోని పొగాకు ఉత్పత్తిదారుల, వర్తకుల సమస్యలను చూసే నిమిత్తం త్వరలో పొగాకు వ్యవహారాల మండలి ఏర్పాటు కాగలదు

ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన పొగాకు ఉత్పత్తి దారుల ప్రతినిధి వర్గానికి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ దినేష్ సింగ్ ఈ విషయం చెప్పారు.

తన వద్దకు రాయబారం వచ్చిన ఈ ప్రతినిధులలో మాట్లాడుతూ శ్రీ దినేష్ సింగ్ పొగాకు విదేశాలలో వున్న మార్కెట్టు గురించి పరిశీలన జరిపే నిమిత్తం ఒక ప్రతినిధి వర్గాన్ని విదేశాలకు పంపదలుచుకున్నట్టు తెలియజేశారు.

దేశ, దక్షిణ ఆర్కాట్ జిల్లాలలో పేరుకగ, నువ్వుల దిగుమతులు అధికమైనందువల్ల నూనె ధరలు తగ్గినట్టు కనబడుతున్నాయి.

తుపానుబాధితులకు కేంద్రం సహాయం

త్వరలో ప్రకటించగలరని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 17—

రాష్ట్రంలోని తుపాను బాధితుల సహాయార్థం కేంద్ర ప్రభుత్వం త్వరలో తగినంత సహాయాన్ని ప్రకటించగలదని రెవిన్యూ పౌర సరఫరాల మంత్రి శ్రీ వి బి రాజు పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

రాష్ట్రంలోని తుపానుబాధిత ప్రాంతంలో పాడు. పర్యటన జరిపివచ్చిన కేంద్ర పరిశీలక బృందం నిన్న శ్రీ రాజుతో చర్చలు జరిపేనిమిత్తం శ్రీ వి. బి. తుది చర్చలు జరిపేనిమిత్తం శ్రీ వి. బి. త్వరలో ఢిల్లీ వెడుతున్నారు.

రాష్ట్రంలో బియ్యం ధరల తగ్గుదల

మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రకటన

మొదటి పంట నుంచి నవంబర్‌లో 23 వేల టన్నులు పైగా బియ్యాన్ని సేకరించినట్టు పత్రికా గోష్ఠిలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 17—

రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నెలలో మొదటి పంట నుంచి 23,347 టన్నుల బియ్యాన్ని సేకరించింది. మొత్తం 3.5 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రొక్యూర్ చేయడం ప్రభుత్వం లక్ష్యం.

ఈ విషయాన్ని సివిల్ సప్లయిల శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు పత్రికా విలేకరులకు తెలియజేస్తూ, కోస్తా జిల్లాలలోనే కాక, జంట నగరాలలో కూడా బియ్యం ధరలు తగ్గిపోయాయని చెప్పారు.

నగరంలో మధ్యతరగతి బియ్యం మార్కెట్ రేటు 130 నుంచి 110 రూపాయలకు, సన్న బియ్యం రేటు 150 నుంచి 130 రూపాయలకు తగ్గినట్టు ఆయన ప్రకటించారు.

నవంబర్ 30 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం గిడ్డంగులలో 80 వేల టన్నుల బియ్యం, 290 వేల టన్నుల గోధుమ, 11,700 టన్నుల జొన్నలు, 2,600 టన్నుల గోధుమ పిండి నిల్వ వున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం గిడ్డంగులనుంచి ప్రతి నెల 35 వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్టు మంత్రి శ్రీ రాజు చెప్పారు.

కొత్తపంట అదనంగా మార్కెట్‌కు వచ్చినప్పుడు ఆహారధాన్యాల ధరలు మరింతగా తగ్గుముఖం పట్టగలవని అయన అన్నారు.



ఆజమ్ ఆర్ట్స్ సమర్పించు

భయంకర బడాచోర్

దర్శకత్వం: M.G. బాలు మాటలు-పాటలు: అనిసెట్టి

NAVRANG





1968 డిసెంబర్ 18 బుధవారం
శ్రీ శోభకనామ సంవత్సర మార్గశిర బహుళ త్రయోదశి
త్రయోదశి : ఉ॥ 7–29 చతుర్దశి. తె॥ 3–43
అనూరాధ : రా॥ 7–54
వర్జ్యం : రా॥ 1–46 నుంచి 3–10 వరకు

* * *

1968 డిసెంబర్ 19 గురువారం
శ్రీ శోభకనామ సంవత్సర మార్గశిర అమావాస్య
అమావాస్య : రా॥ 11–48 జ్యేష్ఠ : సా॥ 4–46
వర్జ్యం : రా॥ 11–42 నుంచి 1–05 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

బిర్లా భవన్

మన దేశంలో ఎంత స్వల్ప విషయమైనా ఒక మహా సమస్యగా ఎందుకు మారుతుందో తెలియదు పెద్ద విషయాల నుంచి చిన్న విషయాలవరకు ప్రభుత్వం అనిశ్చిత వైఖరితో కాలం గడిపివేస్తుంది ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని దెబ్బతీయడానికి ఏ సాకు దొరుకుతుందా అని ఎదురుచూస్తుంటాయి చివరికి రాజకీయాలతో ఏ సంబంధం లేని సమస్య కూడా రాజకీయ సమస్యగా పరిణమిస్తుంది.

లేకపోతే, బిర్లా భవన్‌ను గాంధి స్మారక మందిరంగా స్వాధీనపరచుకొనాలన్న విషయంపై ఇంత రగడ చెలరేగవలసిందా? ఆ భవనాన్ని స్వాధీనపరచుకొనే విషయమై కాంగ్రెసు అగ్రనాయకత్వం, కేంద్రప్రభుత్వం ఎందుకో వైముఖ్యం వహిస్తున్నాయి కాంగ్రెసు పార్టికి చెందిన ఒక పార్లమెంటు సభ్యుడు శ్రీ శశి భూషణ్ బిర్లా భవనాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకోవలసిందేనని భీష్మించి నిరాహారదీక్ష చేస్తున్నారు.

గాంధీజీ సిద్ధాంతాలలో అనేకం, ముఖ్యంగా ఆయన నైతిక సిద్ధాంతాలలో అధిక భాగం, ఆయనతోనే మన రాజకీయ జీవితం నుంచి నిష్క్రమించాయి అయినా, ఆయన తన నైతిక జీవితంలో ఒక ప్రధానాంశంగా చేసుకున్న నిరశన దీక్షలు మాత్రం మిగిలాయి. గాంధీజీ వంటి మహోన్నత వ్యక్తితో చెల్లిన నిరశన దీక్షాయుధం ప్రతివారి చేతిలో పడి అపభ్రంశంగా తయారైంది ప్రతి స్వల్ప విషయానికి నిరశన దీక్ష పట్టడం ఆ దీక్ష పావిత్ర్యాన్నే మలినపరుస్తున్నది. బిర్లాభవన్ సమస్యపై నిరశనదీక్షకు ఒకరు ఉపక్రమించడం ఈ కోవకు చెందినదే

ఈ దీక్షను ప్రతిపక్షాలు, అందులోను వామవాదానికి చెందినవి, సమర్థించడం మరీ వింతగా వున్నది ఎస్ ఎస్ పి, పి ఎస్ పి, కమ్యూనిస్టు అతి, మితవాద పక్షాలు నిరశన దీక్షను సమర్థించడం చూస్తే దీని నొక రాజకీయ సమస్యగా మార్చి, ప్రభుత్వంపై దెబ్బతీయడమే వాటి లక్ష్యమైనట్టు కనబడుతుంది. దీన్నిబట్టి గాంధీజీ పట్ల కాంగ్రెసు సంస్థ కంటె ఈ వామపక్షాలకే అధిక భక్తిశ్రద్ధలున్నవని అర్థం చేసుకోవాలా?

కేంద్ర ప్రభుత్వమైనా ఈ స్వల్ప విషయాన్ని ఇంత సమస్యగా ఎందుకు రూపొందనివ్వాలో తెలియదు. గాంధీజీకి స్మారకచిహ్నాలు ఏర్పాటుచేయడం పట్ల కాంగ్రెసుకు గాని, ప్రభుత్వానికి గాని విశ్వాసం లేకపోలేదు గదా? దేశమంతటా గాంధి స్మారకమందిరాల, స్తూపాలని నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నారు. శత జయంతి కార్యక్రమాలను అట్టహాసంగా ఏర్పాటు చేస్తున్నారు. ఢిల్లీ వచ్చే ప్రతి విదేశీయాతిథి కార్యక్రమంలోను రాజ్‌ఘాట్ సందర్శనను ఒక అంశంగా చేరుస్తున్నారు అయినప్పుడు బిర్లా భవన్‌ను స్వాధీనంచేసుకునే విషయమై, కాంగ్రెసు సంస్థలో సయితం పలువురు ఆందోళన చేస్తున్నప్పటికి, వెనుకాడవలసిన అవసరం ఏమున్నదో తెలియడం లేదు

బిర్లా భవన్‌లో ఒక చోట 1948 జనవరి 30వ తేదీన గాంధీజీ నిర్యాణం చెందారు అది సాధారణ నిర్యాణం కాదు నూటికి, కోటికి ఏ ఒకరికో లభ్యమయ్యే వీరోచిత మరణం. ఆయన జీవితానికి ఎంత ప్రాధాన్యం వున్నదో ఆయన మరణానికి అంతే వున్నది అందుచేత ఆయన మరణస్థలాన్ని జాతీయ స్మారక ప్రదేశంగా, భావితరాలకు జాతి జనకుని జ్ఞాపకాన్ని పదిలపరచేదిగా తీర్చిదిద్దడంలో అసంభావ్యమేమీ లేదు కొందరు కోరుతున్నట్టు ఆ భవనంలో గాంధీజీ జీవితానికి, దినచర్యకు సంబంధించిన వస్తువులను భద్రపరచిన మ్యూజియం, ఆయన రచనలకు, ఆయనపై రచనలకు సంబంధించిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయవచ్చు. ఢిల్లీ యాత్రికులకు చూడదగిన ఒక చారిత్రక తీర్థ క్షేత్రంగా దాన్ని రూపొందించవచ్చు.

ఇప్పుడే వచ్చిన ఒక వార్త ప్రకారం బిర్లా భవన్‌లో గాంధీజీ హత్యజరిగిన స్థలాన్ని మాత్రం స్వాధీనం చేసుకొనాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు మంత్రి శ్రీ జగన్నాథరావు లోకసభలో ప్రకటించారు. ఇది సంతోషించదగిందే గాని, మొత్తం భవనాన్ని బిర్లాలకు తగిన పరిహారమిచ్చి స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తున్నదో తెలియదు బిర్లాభవన్ బిర్లాల సొంత ఆస్తి అయినమాట నిజమే, కాని, జాతీయప్రయోజనాల కోసం అనేకుల సొంత ఆస్తులను ప్రభుత్వం పరిహార మిచ్చి స్వాధీనం చేసుకోవడం లేదా? అలాగే బిర్లాభవన్‌ను మొత్తంగా స్వాధీనం చేసుకోవచ్చుగదా? భవనంలో కొంతభాగాన్ని స్వాధీనం చేసుకొనడం తప్పు కానప్పుడు మొత్తాన్ని స్వాధీనం చేసుకొనడంలో తప్పు ఏమున్నది? నిజానికి ఈ సమస్య ఇంతగా పెరిగిపోకముందే, ఒకప్పుడు గాంధీజీకి అత్యంత సన్నిహితులుగా మెలగిన బిర్లాలు ఆయన నివాసంచే పునీతమైన తమ భవనాన్ని ఏనాడో స్వచ్ఛందంగా, పరిహార ప్రశ్న లేకుండా, భారతజాతికి బహూకరించి వుండవలసింది. ఇప్పటికైనా వారు ఆ పని ఎట్టి మానసిక, తదితర సంకోచాలు లేకుండా చేయగలిగితే దేశం సంతోషిస్తుంది.

సినిమాలలో అసభ్యత

చలన చిత్రాలలో అసభ్యత రానురాను ఎక్కువ అవుతున్నదని కొంతకాలంగా ప్రజల నుంచి, ప్రజాప్రతినిధుల నుంచి ఫిర్యాదులు వినవస్తున్నాయి వీటిపై ఇన్నాళ్ళకైనా సెన్సార్‌బోర్డు ఒక నిర్ణయానికి రావడం ముదావహం సెన్సార్ నిబంధనలను మరింత తీవ్రంగా వర్తింపజేయడానికి ఇటీవల మద్రాసులో సమావేశమైన సెన్సార్ బోర్డు నిశ్చయించినట్టు ఒక వార్త తెలుపుతున్నది.

చలన చిత్రాలు ప్రారంభమైన తొలిరోజులలో వాటి నొక వింతగా ప్రజలు పరిగణించేవారు. ఆ తర్వాత యథార్థ సంఘటనలను యథాతథంగా రికార్డ్ చేయడానికి ఒక సాంకేతిక సాధనంగా చలన చిత్రాలను పరిగణించేవారు మరి కొంతకాలం గడచిన తర్వాత చలన చిత్రాలను కళారూపాలుగా పరిగణించారు ఆ పిదప కళకు ప్రాధాన్యం తగ్గిపోయి చలన చిత్రాలు వ్యాపారవస్తువు లైనాయి కనీసం మనదేశంలో నిర్మితమవుతున్న చిత్రాలలో అధికభాగం వ్యాపార దృష్టితో తయారవుతున్నవే తప్ప, వాటి విషయంలో కళ అనే ప్రసక్తిని తీసుకురావడానికే వీలులేదు,

ప్రతిది ఒక వ్యాపారంగా తయారైన ఈ రోజులలో చలన చిత్రాలు మాత్రమే కళాఖండాలుగా వర్ధిల్లాలని కోరడంలో అర్థంలేని మాట నిజమేగాని, వ్యాపార ధర్మానికి కూడా కొన్ని పరిమితులు—సాంఘికమైనవి, నైతికమైనవి—వుండక తప్పదు. అందులో చలన చిత్రాలకు ప్రజాబాహుళ్యంపై, ముఖ్యంగా బాల బాలికలపై వున్న ప్రభావం అపారమైనది వారి లేతమనస్సులను కలుషితం చేసే విధంగా చలన చిత్రాలు రూపొందడం జరిగితే అది నిస్సందేహంగా నిరసించదగింది.

అన్ని చిత్రాలలో కాకపోవచ్చు గాని, కొన్నిటిలోనైనా మరీ మితిమీరిన శృంగారాన్ని నిర్మాతలు ప్రవేశపెడుతున్నారు ఇది భారతీయ సంప్రదాయ విరుద్ధమని వాపోయేవారితో మేము ఏకీభవించలేము మన కావ్యాల నిండా, మన శిల్ప, చిత్రలేఖన కళల నిండా మితిమీరిన శృంగారం కనబడుతుంది. నిజమే కాని, అంత మాత్రాన చలన చిత్రాలలో పచ్చి శృంగార సన్నివేశాలు ఎందుకు వుండరాదని వాదించడంకూడా అర్థంలేనిది. గతించిన కాలాన్ని, పూర్వ సంప్రదాయాలను మన మిప్పుడు చేయగలిగిందేమీ లేదు ఈనాటి యువతీ యువకులపై—కాదు, ముక్కుపచ్చలారని బాల బాలికలపై—చలన చిత్రాలలోని అసభ్య శృంగార సన్నివేశాలకు ఎంత ధూర్త ప్రభావం వుంటున్నదో మాత్రమే మనం విచారించదగు విషయం. మన నిర్మాతలలో, కళాకారులలో అఖండ ప్రజ్ఞాధురీణులైనవారున్నారు. శృంగారంలేనిదే దృశ్యకావ్యంగాని, శ్రవ్యకావ్యంగాని లేనిమాట వాస్తవమే కాని, ఒక స్థాయి కంటె క్రిందికి దిగజారకుండా, శృంగారాన్ని ఒక పరిమితికి దాటనివ్వకుండా చలన చిత్రాల వ్యాపార ధర్మాన్ని కొనసాగించగల సూత్రాన్ని వారు కనుగొనలేరా?

ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌లపై పాకిస్తాన్ "దాడి"

పాకిస్తాన్-అఫ్ఘనిస్తాన్‌లు-రెండూ ముస్లిం దేశాలైనా రెంటికి సరిహద్దు ప్రాంతంలో సాగుతున్న పఖ్తూన్ ప్రజల తిరుగుబాటు ఈ రెండుదేశాల మధ్య సంబంధాలను చాలా చెడగొట్టివేస్తున్నాయి. "అఫ్ఘనిస్తాన్, పఖ్తూనిస్తాన్ సమస్యపై తనవైఖరిని మార్చుకోకపోతే ఆర్థిక దిగ్బంధన చెయ్యక తప్పదు" అని ఈ మధ్య పాకిస్తాన్ బెదరించింది. కాని అఫ్ఘనిస్తాన్ ఈ బెదరింపును లెక్కచేసినట్టు లేదు. రావల్పిండి, కాబూల్ అంతర్గత వైరుధ్యాలు తీవ్రస్థాయికి వెళ్ళినా ఆశ్చర్యంలేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా ఈ మధ్య ఐక్యరాజ్యసమితిలో స్వయంనిర్ణయ హక్కు విషయమై అఫ్ఘన్ ప్రతినిధి జ్వాక్ ఉపన్యాసం గమనార్హమని సూచిస్తున్నారు.

స్వయంనిర్ణయహక్కులను కాశ్మీర్ సమస్యకు ముడిపెట్టి పాకిస్తాన్ ప్రతినిధి అర్షద్‌హుస్సేన్ ఇండియాను ఒక ఘోర హిందూ సామ్రాజ్యమని విందించాడు. ఇతని వాదాన్ని చక్కగా వినియోగించుకున్న అఫ్ఘనిస్తాన్ ప్రతినిధి, అదే వాదాన్ని పాకిస్తాన్ ప్రతినిధికి అతిసైపుణ్యంగా తగిలించాడు.

"కాశ్మీర్ విషయంలో స్వయంనిర్ణయహక్కు కావాలనే పాకిస్తాన్ తన క్రిందనున్న ప్రజలు అదే హక్కును కోరితే ఆమోదించడంలో అర్థంలేదు" అన్న ఫజుల్‌హక్ "గత ఇరువదేండ్లలో కాశ్మీర్‌లో జరిగిన నాలుగు జనరల్ ఎన్నికలు కాశ్మీర్ సమస్యకు శాశ్వతంగా నీలువేయలేదని పాకిస్తాన్ ఊహించినట్టయితే, 1947 లో పరిహద్దురాష్ట్రంలో జరిగిన రిఫరెండంలో పాకిస్తాన్‌నుంచి విడిపోవడానికిస్పష్టంగా అభిప్రాయం వెల్లడించిన పఖ్తూన్ ప్రజల సంగతేమిటి?" అని ఆయన ప్రశ్నించాడు. "ముస్లిం అయిన అయూబ్‌ఖాన్ అధ్యక్షుడుగావున్న పాకిస్తాన్ అల్పసంఖ్యాకులైన పఖ్తూన్ ప్రజలకు అన్యాయం చెయ్యలేదు." అని చెప్పే పాకిస్తాన్, ముస్లిం రాష్ట్రపతిగా వున్న ఇండియాలో అల్పసంఖ్యాకులైన ముస్లిం ప్రజలకు అన్యాయం జరుగుతుందనడంలో అర్థంలేదు అని ఆయన సమితిలో స్పష్టం చేయడం పాకిస్తాన్‌ను దిగ్భ్రమలో ముంచినట్టున్నది.

పాకిస్తాన్-అఫ్ఘనిస్తాన్‌తోవున్న వ్యాపార, ఆర్థిక బదంబదీకలను రద్దుచేసింది. ఈ బదంబదీకలు రద్దు కావడంతో రవాణా సౌకర్యాలు రద్దయి ఎగుమతులు పడిపోయి అఫ్ఘనిస్తాన్ నష్టపడుతుంది. అయినప్పటికీ తన అభిప్రాయాన్ని ఆ దేశం నిర్భయంగా ప్రకటించింది. అక్టోబర్ ఆఖరు వారంలో అఫ్ఘనిస్తాన్ రాజు అసెంబ్లీలో మాట్లాడుతూ "స్వేచ్ఛకోసం పరిశుద్ధమైన జీవితం కావాలని కోరిన పఖ్తూన్ ప్రజలను పాకిస్తాన్ క్రూరంగా అణచివేయడం క్షంతవ్యం కానేరదు. ఇలానే జరిగితే అఫ్ఘనిస్తాన్ చూస్తూ వూరుకుండలేదు. ఇదొక అంతర్జాతీయ సమస్య కాకతప్పదు" అన్నాడు. అధిక సంఖ్యాక అఫ్ఘన్ ప్రజలు పఖ్తూన్ ఉద్యమాన్ని అమితాదరాల బలపరుస్తున్న విషయం పాకిస్తాన్ విలేకరులే వ్రాస్తున్నారు. దీనికి కారణం అఫ్ఘనిస్తాన్‌లో మకాం వేసి వున్నన్న పరిహద్దు గాంధి ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ అని పాకిస్తాన్ పత్రికలు ఆరోపిస్తున్నాయి. గఫర్‌ఖాన్ పోషణకు అఫ్ఘన్ ప్రభుత్వం బాధ్యత వహిస్తున్నదని. పఖ్తూన్ తిరుగుబాటువాయకుల కేంద్రం కాబూల్ పట్టణమని "పాకిస్తాన్ టైమ్స్" పత్రిక విలేకరి వ్రాస్తున్నాడు. నగరంలో ఒక ముఖ్యమైన రోడ్ల కూడలిని "పఖ్తూన్ విప్లవచౌకు" అని పేరు పెట్టడానికి అఫ్ఘన్ ప్రభుత్వం అంగీకరించడాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందికూడా. అంతేకాకుండా పఠాన్‌జాతి ముస్లిం అయిన భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్,

శ్రీ

జి. సి. కొండయ్య

అఫ్ఘన్ ప్రభుత్వం పాలకులైన పఖ్తూన్‌లు కలసి పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఇస్లాం ధర్మానికి వ్యతిరేకంగా చేసిన కుట్రే పఖ్తూన్ తిరుగుబాటు అని పాకిస్తాన్ పాలకవర్గం గుసగుసలలో వినిపించడం వింతగా వుంటుంది.

పాకిస్తాన్‌లో ఏమి జరిగినా అది ఇండియాపై నెట్టివేస్తే ప్రజలు నమ్మజాలరనే భ్రమకు పాకిస్తాన్ పాలకులు లోనయిట్టున్నారు. విజాతికి పాకిస్తాన్ అఫ్ఘనిస్తాన్ దౌత్యసంబంధాలకో భారత-పాకిస్తాన్ వైరుధ్యాలకో సంబంధించింది కానేకాదు. పఖ్తూన్ ప్రజల పోరాటం. సరిహద్దు జాతులైన పఖ్తూన్, బెలూచీ మహమ్మదీయులు ఏనాడూ పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అంగీకరించడంగాని, తలవంచడంగాని చెయ్యలేదు, పాకిస్తాన్ ఏర్పడిన 1947 నుంచి ప్రత్యేక ప్రాంతీయ స్వేచ్ఛకు పోరాడుతూనే వున్నారు. అఫ్ఘనిస్తాన్ ఈ విషయంలో ఎంత దూరం పోతుందో ఊహించుకోవచ్చు. భుట్టో అరెస్టుకు కారణాలను పాకిస్తాన్ ప్రభుత్వం ఈ క్రింది విధంగా ప్రకటించింది.

(1) ఏకాకు జాతీయులతో ఒక ప్రత్యేక గెరిల్లా వైన్యాన్ని నిర్మించి అధికారాన్ని స్వాధీనం చేసుకొనడానికి ప్రయత్నించడం.

(2) శత్రు దేశాల సహకారంతో సరిహద్దులలో రవాణా వసతులను ధ్వంసం చేయడానికికుట్ర పన్నడం.

(3) ప్రముఖ పాకిస్తాన్ పాలకుల హత్య చేయడానికి ఆలోచించడం లాంటివి ఆరోపించారు.

సరిగా ఇలాంటివే అగర్తలా కుట్ర కేసు పేరులో నిర్బంధించిన ప్రముఖ తూర్పు పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకులపై మోపబడినాయి. ఒక వైపు ఏజెంట్లను సృష్టించడానికి రకరకాల లంచాలు కానుకలు చాలామందికి దానంచేస్తూ, రెండవ వైపు తీవ్రమైన పోలీసు ఎద్దటులలో ప్రత్యర్థుల ఆస్తులను స్వాధీనం చేసుకొనడం, బంధుమిత్రులను నిర్బంధించడం నాయకులను దాచివుంచారనే నెపంతో నానా హింసలను యువకులను గురిచెయ్యడం జరిగించిన ఫలితం అంతగా కనిపించదు.

ఇవేవీ తగిన ఫలితాలు ఇవ్వకపోవడంతో ఇప్పుడొక కొత్త ప్రచారం పాకిస్తాన్, లేవనెత్తింది. ఇండియాలు, అఫ్ఘనిస్తాన్ కలసి రావల్పిండికి వ్యతిరేకంగా సరిహద్దు జాతులను లయచేయాలు. ధనం ఇచ్చి విధ్వంసానికి ప్రోత్సహిస్తున్నాయని బహిరంగంగానే పాకిస్తాన్ ఆరోపిస్తున్నది. ఇట్టి కల్పిత నేరారోపణల వల్ల భారతదేశంపై ద్వేషంగా మార్చి ప్రజల సంతృప్తిని విచ్ఛిన్నం చెయ్యవచ్చునని పాక్ పాలకులు అందనాగ పరిశీలకులు భావిస్తున్నారు. దీనికి సాక్ష్యంగా ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్‌ను చూపిస్తున్నారు. ఆ మహానాయకుడు గాంధి సహచరుడుగా స్వాతంత్ర్యోద్యమంలో అనేక త్యాగాలు చెయ్యడంవల్ల మచ్చలేని ఆయన జీవితాన్ని సరిహద్దు ప్రజలు పరలోకానికి పోతున్నారు. కాపుగ ఆయనపైన అయూబ్‌ఖాన్ స్వయంగా దేశద్రోహి అని ప్రచారం ప్రారంభించడంతో ఆగక, ప్రభుత్వ ఆదరాతో నడిచే పత్రికలను పురికొల్పి నానా దుష్ప్రచారం లేవనెత్తారు. భారతీయులు ఆయనపైన కనబరచే సానుభూతి పాకిస్తాన్‌లో ఒక నేరం క్రింద ఆరోపిస్తున్నారు.

గతంలో సరిహద్దు రాష్ట్రాలకు అధికవేతన ప్రతిపత్తి కావాలనే కోర్కెను ప్రతిపక్షాలు సహితం ప్రతిపాదించాయి. ఇప్పుడు ఆపరిస్థితి మారిపోయింది. దాదాపు ప్రతిపక్షాలన్నీ పఖ్తూన్, బెలూచీ ప్రజల అధికార స్వాతంత్ర్యోద్యమాన్ని ఇప్పుడు బలపరుస్తున్నాయి. భుట్టో అతని పార్టీయే కాకుండా ప్రతిపక్షాలన్నీ కలసి అయూబ్‌ను గద్దెదించడానికి లేవనెత్తిన పోరాటంలో సరిహద్దు జాతుల పోరాటం ఇప్పుడొక అంతర్భాగం కావడం అఫ్ఘనిస్తాన్ అధికారయుతంగానే ఈఉద్యమంవల్ల సానుభూతి కలిగివుండడంతో అయూబ్‌ఖాన్ పరిస్థితి తీవ్రమైన సంక్షోభంలో పడింది. తుదకిది పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ కలహంగా మారుతుందేమోనని అనుమానించే పరిశీలకులు లేకపోలేదు.

అదృష్ట.దురదృష్టాలకు దూరం ఎంత? లండన్ - సిడ్నీ కారు పందెంలో వింత సంఘటనలు

సిడ్నీ, డిసెంబర్ 17— లండన్—సిడ్నీ కారు పందెంలో ఇప్పటి వరకు ఆధిక్యంలోనేవున్న బెల్జియంకు చెందిన లూసెన్ బియాంచీ నేడు తమ వర్గానికి ఆఖరి దశలో ప్రమాదానికి గురయ్యాడు. ఆఖరి బెల్ పాయింట్‌కు ఉత్తరంగా నాలుగుమైళ్ళ దూరంలో అతని కారు ప్రమాదానికి లోనై, తునాతునకలయింది. బియాంచీ చాలా తీవ్రంగా గాయపడ్డాడు.

తలమీద బలంగా గాయాలు తగిలినందున బియాంచీని అసుపత్రికి తరలించారు.

నేడు బ్రోక్‌నే హిల్స్‌వద్ద మజిలీకి చేరుకొనేటప్పటికే. పోటీలో పాల్గొన్న అన్ని కారులకంటే బియాంచీ కారు ముందుగా వున్నది. బ్రిటన్‌కు చెందిన రోజర్ క్లార్క్ తృతీయ స్థానంలో వున్నాడు.

పదివేల స్టెర్లింగుల ప్రథమబహుమతి గెలుచుకొనడానికి ఇంకా నాలుగుమైళ్ళ దూరంప్రయాణం చేయవలసియుండిగా ఆఖరి క్షణంలో బియాంచీని దురదృష్టం వెన్నాడింది, ఇంకా నాలుగుమైళ్ళ ప్రయాణించివుంటే ప్రథమ బహుమతిని బియాంచీ దక్కించుకునేవాడే, అయితే ప్రమాదానికి గురికావడం అతని దురదృష్టం.

హిల్‌మన్‌హంటర్ కారులో స్కాట్‌లాండ్‌కు చెందిన అంద్రూ కామన్ ఇవటివరకు ద్వితీయుడుగా వస్తున్నాడు. బియాంచీకి అంద్రూ కోవన్ 11 పెనాల్టీ పాయింట్ల వెనుకమాత్రమే వున్నాడు.

బహుశా అంద్రూ కోవన్ విజేత కావచ్చునని ఇప్పుడు అందరూ విశ్వసిస్తున్నారు.

విజేతగా అంద్రూ కోవన్

లండన్‌నుంచి సిడ్నీకి పదివేల మైళ్ళ కారుపందెంలో బ్రిటన్‌కుచెందిన అంద్రూకో వన్ తన హిల్మన్‌హంటర్ కారులో గమ్యస్థానానికి చేరుకొనడంతో విజేతగా ప్రథమ బహుమతిని దక్కించుకున్నాడు.

భారతీయ కాలమానం ప్రకారం నేటి ఉదయం 8.49 గంటలకు ఫైనల్ బెల్‌పాయింట్ వద్దకు కామన్ చేరుకున్నాడు.

బ్రిటన్‌కు చెందిన పాడీ హాప్‌కర్క్ ద్వితీయుడుగా గమ్యాన్ని చేరుకొన్నట్టు ప్రకటించారు. మూడవస్థానం ఆస్ట్రేలియాకు చెందిన బయాన్‌వాన్‌కు లభించింది.

పోర్డు కార్టినా వరకు ద్వితీయ స్థానంలో వచ్చిన, రోజర్ క్లార్క్ కారు మధ్యలో చెడిపోవడంవల్ల, పందెంలో వెనుకబడిపోయాడు.

కోవన్‌కు ఘనస్వాగతం

లండన్-సిడ్నీ కారు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుచుకున్న ఇద్దరు బ్రిటన్లు అంద్రూ కోవాన్‌కు, పి. హాప్ కర్క్‌కు తుది పరీక్షకు సమయం ఉదయం నుంచి వీక్షిస్తున్న వేలాది ప్రజలు ఘనస్వాగతం చెప్పారు.

మొదట 12 స్థానాలలో ఈ క్రింది వారు తాత్కాలికంగా గెలుపొందినట్టు ప్రకటించారు.

ఈ జాబితాను రేపు అధికారరీత్యా ప్రకటిస్తారు.

1. అంద్రూ కోవన్ (బ్రిటన్)
2. పి. హాప్‌కర్క్ (బ్రిటన్)
3. బి. వాన్ (ఆస్ట్రేలియా)
4. ఎస్. జాసడ (పోలెండ్)
5. బి. హాడ్‌సన్ (ఆస్ట్రేలియా)
6. అల్టోనెన్ (బ్రిటన్)
7. క్లియంట్ (పశ్చిమ జర్మనీ)
8. హెచ్. వర్ (ఆస్ట్రేలియా)
9. కేరెట్ (ఫ్రాన్సు)
10. రోజర్ క్లార్క్ (బ్రిటన్)
11. ఉమ్మిన్ (ఆస్ట్రేలియా)
12. ఫెర్గుసన్ (ఆస్ట్రేలియా)

ఒకానొక దశలో అందరికంటే ముందువుండి, దాదాపు విజయం పొందడం తథ్యమనుకొన్న రోజర్ క్లార్క్ తమ కారు ఇంజన్ చెడిపోవడంవల్ల చివరకు 10 వ స్థానం గెలుచుకొనడం గమనార్హమైన విశేషం

పైర్లు, ట్యూబుల కొరత తగ్గించే చర్యలు

పారిశ్రామికాభివృద్ధి శాఖ పరిశీలిస్తున్నట్టు కేంద్ర మంత్రి వి. కె. ఆర్. వి. రావు ప్రకటన

పాట్నా, డిసెంబర్ 17— బస్సు, ట్రక్కు టైర, ట్యూబుల కొరతను తగ్గించడానికి అవసరమైన చర్యలు గైకొనాలని పారిశ్రామికాభివృద్ధి కంపెనీ వ్యవహారాల శాఖ ఆలోచిస్తున్నట్టు కేంద్ర రవాణా, నౌకాయాన శాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ట్రాన్స్‌పోర్టు అవరేటర్ల సదస్సులో వెల్లడించాడు.

మోటార్ వాహనాలపై విధించబడిన పన్ను రోడ్లు, రోడ్డు రవాణాలకు వినియోగించబడగలదని డాక్టర్ రావు చెప్పాడు.

బీహారులో ట్రక్కులు, బస్సుల, టాక్సీల అవరేటర్ల సదస్సులో ఆయన ప్రసంగించారు.

మోటారు రవాణాపై విధించబడిన పన్ను ఎక్కువ అని కేస్కర్ కమిటీ వెలిబుచ్చిన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తాను. అయితే ప్రస్తుతం పెక్కు కార్యక్రమాలను చేపట్టి కృషి చేస్తున్న ఈ సమయంలో పన్ను తగ్గింపు గురించి కోరడం అభిలషణీయం కాదు" అని ఆయన చెప్పాడు.

గదగ్ రైల్వే సెక్షన్‌లో గూడ్సు బండికి ప్రమాదం

హుబ్లీ, డిసెంబర్ 17— దక్షిణ మధ్య రైల్వేలోని గదగ్-షోలాపూరు సెక్షన్‌లో బదామి సమీపాన విన్న ఉదయం ఒక గూడ్సు బండికి ప్రమాదం సంభవించి, 13 వ్యాగన్‌లు పట్టాలను తప్పిపోయినట్టు ఇక్కడ రైల్వే అధికారులు తెలియజేశారు.

ఇరువైపులనుంచి వచ్చిన రైళ్ళకోసం ప్రయాణీకులను బస్సులద్వారా చేరవేశారు. ప్రాణనష్టం జరగలేదు.

ఫరక్కాబరాజ్ సమస్యపై ఇండియా పాకిస్తాన్ ప్రతినిధుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 — ఫరక్కాబరాజ్ సమస్యపై ఇండియా పాకిస్తాన్ దేశాల ప్రతినిధుల మధ్య కార్యదర్శుల స్థాయి చర్చలు విన్న తిరిగి ప్రారంభమయినాయి. మూడుగంటల సమావేశం అనంతరం చర్చలుతిరిగి ఇవాళ కొనసాగ లవని ప్రకటించబడింది.

శ్రీకాకుళంలో ఉగ్రవాదుల చర్యలు

అణచివేయడానికి పొరుగురాష్ట్రాల సహకారం

కలకత్తా, డిసెంబరు 17— ఆంధ్రప్రదేశ్‌లో సక్సెల్‌దారి ఉద్యమంవంటి ఉద్యమం లేదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్నఇక్కడ అన్నాడు.

పార్వతీపురం ప్రాంతంలో కొందరు దోపిడీలు చేసి ఒరిస్సా, దుర్గప్రదేశ్‌లలోని అడవులకు పారిపోతున్నారని, పొరుగు రాష్ట్రాలు లోద్దాటుని వీరి చర్యలను అరికట్టడానికి కృషి జరుగుతున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నాడు.

ఉగ్రవాదుల నాయకుడు చెంపా సత్యంను త్వరలో అరెస్టుచేయడం జరగవచ్చు.

డి. ఎం. కె. మంత్రి ప్రాంతీయ తత్వం

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బాలిరెడ్డి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17— తిరుపతి కొండపై ముద్రాసు రాష్ట్రం నుంచి వచ్చే భక్తులు వెంకటేశ్వరస్వామికి చెల్లించే ముడుపులో సగభాగం తిరుపతిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి చేయవలసి నదిగా డి.ఎం.కె. దేవాదాయశాఖ మంత్రి సలహా యివ్వడం భక్తుల దృష్టి కూడా ప్రాంతీయ తత్వాన్ని ప్రోత్సహించడమే నని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సి. బాలిరెడ్డి నేడు ఒక పత్రికా ప్రకటనలో ఆరోపించారు.

డి. ఎం. కె. మంత్రికి వెంకటేశ్వరస్వామికి ముద్రాసు వాళ్ళ డబ్బు పోతుందనే తపన తప్ప శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామిపైగల అనన్యభక్తిలో ప్రకటించిన ప్రకటన కాదని ఆయన అన్నారు.

మధ్యంతర ఎన్నికల సందర్భంలో అల్లర్ల నిరోధం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, డిసెంబర్ 17— వచ్చే మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఎట్టి అల్లర్లనయినా పూర్తిగా అణచివేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయంలో అయిదు బెటాలియన్ల కేంద్ర రిజర్వు దళాలను పంపాలని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరినట్టు ఒక అధికార ప్రతినిధి వెల్లడించాడు.

వార్తలలోని వ్యక్తి

ఒకప్పటి హోటల్ క్లీనర్: త్వరలో అమెరికా విదేశాంగ మంత్రి

శ్రీ విలియం పి. రాజర్స్

రేపు జనవరి 20 వ తేదీన అమెరికా విదేశాంగ మంత్రి పదవిని స్వీకరించనున్న విలియం పి. రాజర్స్ చిన్నప్పుడే తండ్రిని కోల్పోయి, హోటళ్ళలో కప్పులుకడిగి, వీధులలో తిరిగి ప్రష్టులు అమ్ముకుని, డబ్బు సంపాదించి, కష్టపడి చదువుకుని పైకి వచ్చినవాడు.

శ్రీ రాజర్స్ చిన్నప్పుడు చదువులో తెలివి లేటలను ప్రదర్శించినందుకు ఆయన కు స్కాలర్‌షిప్పు లభించింది. అయన బి. ఏ. డిగ్రీని. లా డిగ్రీ స్కాలరు షిప్పులోనే సంపాదించారు

శ్రీ రాజర్స్ న్యూయార్క్ రాష్ట్రంలో జన్మించారు. ఆయన తండ్రి ఇన్సూరెన్సు ఏజెంటు. బాల్యంలోనే తండ్రి పోయినందున ఆయన తాతగారింట్లో పెరిగాడు. ఆయన లా డిగ్రీ తీసుకొన్న తరువాత న్యూయార్క్ రాష్ట్రంలో కొంతకాలం అసిస్టెంట్ అటార్నీగా పనిచేశాడు. ద్వితీయ ప్రపంచ సంగ్రామం సమయంలో ఆయన నౌకాదళంలో పనిచేశాడు. ఇప్పుడు అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన శ్రీ నిక్సన్‌లో ఆయనకు అప్పుడే పరిచయమైనది. అప్ప

ఆకాశవాణి వార్త ప్రసారాలలో మార్పులు

రాజ్యసభలో కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా సమర్థన

సావధాన తీర్మానంపై చర్చలో పలువురు సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17—

ఆకాశవాణి వార్తా ప్రసారాల వేళలలో ఇటీవల జరిగిన మార్పులను కేంద్ర రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా నేడు రాజ్యసభలో గట్టిగా సమర్థించారు.

ఆకాశవాణి ఉదయ ప్రసారాలలో ఇంగ్లీషు వార్తలకంటె హిందీ వార్తలకు ప్రాధాన్యం ఇవ్వడం గురించి ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. డి. మణి, మరి అందుగురు సభ్యులుతెచ్చిన సావధాన తీర్మానంపై పరిశీలన సందర్భంలో పెక్కుమంది సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

మార్పులు అర్థంలేనివని, అనవసరమైనవని చాలమంది సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

దక్షిణాదిన, ముఖ్యంగా విద్యార్థివర్గాలు హిందీ వ్యతిరేక ఉద్యమం లేవనెత్తడానికి ఈ నిర్ణయం దోహదం చేయవచ్చునని దక్షిణాది సభ్యులు పెక్కుమంది ఆందోళన వ్యక్తంచేశారు.

నిర్ణయం సమంజసమైనదేనని శ్రీ షా పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లీషులకు సమాన ప్రాముఖ్యత నివ్వాలన్న ఆకాశవాణి విధానాలకు అనుగుణంగా ఈ నిర్ణయం చేయబడినట్టు ఆయన చెప్పారు.

ప్రధానంగా వార్తా ప్రసారాలు ఉదయం ఎనిమిది గంటలకు, సాయంత్రం తొమ్మిది గంటలకు జరుగుతున్నాయి. వీటిలో ఒక సందర్భంలో హిందీ వార్తలు, రెండవ సందర్భంలో ఇంగ్లీషు వార్తలు ప్రసారం చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ విధంగానే ఉదయం ఎనిమిది గంటలకు హిందీ వార్తలు, రాత్రి తొమ్మిది గంటలకు ఇంగ్లీషు వార్తలు ప్రసారమవుతున్నాయి అని ఆయన అన్నారు.

డిసెంబర్ ఎనిమిది నుంచి రెండు ఇంగ్లీషు వార్తా ప్రసారాలు, రెండు హిందీ వార్తా ప్రసారాలు జరుగుతున్నాయి. ఇంగ్లీషు వార్తలు ఉదయం 8.15 గంటలకు, రాత్రి 9.00 గంటలకు ప్రసారమవుతున్నాయి. హిందీ వార్తలు ఉదయం 8.00 గంటలకు, రాత్రి 8.45 గంటలకు ప్రసారం చేయబడుతున్నాయి. ఇంగ్లీషు, హిందీ వార్తలను వరుసగా ప్రసారం చేయడమే దీని ఉద్దేశం అని ఆయన వివరించారు.

ఉదయం ఎనిమిది గంటలకు ఇంగ్లీషు వార్తలు వినడం ప్రజలకు అలవాటు అయింది. ఇప్పటి మార్పును శ్రోతల అభిప్రాయం ప్రకారమే చేశారా? మార్పు కావాలని శ్రోతలు కోరారా? పూర్వం ఒక హిందీ వార్తా ప్రసారం మాత్రమే నిర్బంధంగా వుండేది. ఇప్పుడు రెండు ప్రసారాలు వినవలసివస్తున్నది" అని శ్రీ ఎ. డి. మణి అన్నారు.

"ఈ విషయంపై ప్రజలు విభిన్న అభిప్రాయాలను వ్యక్తపరచారు. నిర్ణయం సమంజసమైనదే. దక్షిణాది ప్రజలు ఈ నిర్ణయాన్ని మన్నించగలరని ఆశిస్తున్నా" నని మంత్రి శ్రీ షా అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. మునిస్వామి మాట్లాడుతూ, దక్షిణాది ప్రజలలో ఈ మార్పులు మానసికాందోళనకు దారితీశాయని అన్నారు, దక్షిణాదివిద్యార్థులు ఉద్యోగులు ఉదయం ఎనిమిది గంటలకు ఇంగ్లీషు వార్తలు వినడానికి అలవాటు పడ్డారు, వెనకటి వేళలకే మరల మార్పండి అని ఆయన కోరారు.

"హిందీతో కేంద్రం సంబంధాలు సత్యం, న్యాయం, వివక్షతా విధానాలపై ఏర్పరచబడ్డాయి. సరియైన మార్గం అవలంబించబడుతుంది" అని మంత్రి పేర్కొన్నారు.

ఆకాశవాణి హిందీ వార్తలకు ప్రాముఖ్యత ఇవ్వాలనుకున్న పక్షంలో ఇంగ్లీషు వార్తల వేళలలో మార్పు చేయకుండానే దానిని సాధించవచ్చుగదా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పార్థసారథి ప్రశ్నించారు. హిందీ వార్తలను ఉదయం 7.45 నుంచి ప్రసారం చేయవచ్చు అని ఆయన సూచించారు. ప్రసార సమయాలు మార్చడం సరి కాదు. విద్యార్థుల ఆందోళన దృష్ట్యా శిలువులు అయిపోయేలోగానైనా దీనిని మార్చవచ్చునని ఆయన అన్నారు.

"ఉత్తర, దక్షిణ ఇండియాలకు నేను సమాన ప్రాముఖ్యం ఇస్తాను. విద్యాసంస్థల సూచనేవరకు దానికి పూర్తి సంబంధంలేదు ఇది ఒక చిన్నకారణం మాత్రమే. ఈ విషయంలో దక్షిణాదివారు సహనం చూపాలి" అని శ్రీ షా సూచించారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ లోకనాథ మిశ్రా మాట్లాడుతూ ఈ మార్పులు దక్షిణాది రాష్ట్రాలలో తీవ్ర ఉద్రిక్తతను సృష్టించినట్టు పేర్కొన్నారు. హిందీ వర్గాల కొరకు ప్రకారం ఈ నిర్ణయం జరిగినట్టు శ్రీ షా చేసిన ప్రకటనలను ప్రస్తావించి శ్రీ మిశ్రా హిందీ పార్లమెంటు సభ్యులే కాక బ్రోతలో ఎవరు ఈ కోరికను వెలిబుచ్చారని అడిగారు. పార్లమెంటు ఉభయ సభలనుంచి ఈ విషయంలో ఎవరు అడిగినట్టు లేదని ఈ మార్పులు చేయడం జాతి సమైక్యతకు దోహదంచేయగలదని రేడియో సమాచార శాఖ అనుకుంటున్నదా అని ఆయన ప్రశ్నించారు.

ఈ విషయాలపై జనవరి నుంచి పరిశీలన జరుగుతున్నదని, నిర్ణయం ఇప్పుడు చేయబడిందని మంత్రి చెప్పారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్ మార్పులను సమర్థిస్తూ రాజ్యాంగంలో కూడా హిందీ అనంతరమే ఇంగ్లీషుకు స్థానం వున్నట్టు చెప్పారు. మొత్తం వార్తా ప్రసారాల కాలంలో మూడింట రెండు వంతులు హిందీ వార్తలకు ప్రత్యేకించి మిగతా కాలాన్ని ఇంగ్లీషుకు ఇవ్వాలని ఆయన సూచించారు.

జాతియత సహజీవనానికి తోడ్పడే విధంగా ప్రజలఅలవాట్లలో మార్పు తీసుకురావలసివున్నదని శ్రీ షా అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు డాక్టర్ మంగళ్‌దేవి తాల్వార్ మాట్లాడుతూ దక్షిణాది ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజల దృక్పథాలలో సర్దుకు పోవడానికి ప్రయత్నించాలని సూచించారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ తిల్లాయి విల్లాలన్, ఇతరులు మద్రాసు ప్రభుత్వం అభిప్రాయాన్ని స్వీకరించాలని సూచించారు.

తమిళనాడు ప్రభుత్వంనుంచి కేంద్రానికి విరసన ప్రకటన అందినదా? కేంద్రం దానికి ఏ విధంగా సమాధానం ఇస్తుంది? అని శ్రీ విల్లాలన్ అడిగారు.

తన దృష్టిలో ఇండియా మొత్తం ఒకటేనని. అందరిని సమానంగా చూడడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.

ఏ. ఎస్. పి. సభ్యుడు శ్రీ ముల్కా గోవిందరెడ్డి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైతో శ్రీ షా చర్చల సందర్భంగా మద్రాసు ప్రభుత్వం ఎట్టి అభిప్రాయం వ్యక్తపరచిందని అడిగారు.

చర్చల స్వభావం గురించి తాను ఏమీ చెప్పదలచుకోలేనని శ్రీ షా అన్నారు.

నిర్ణయంలో "తెలివి"గా చేసినదిలేదని, అది దక్షిణాది ప్రజలకు నష్టం కలిగించగలదని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి యశోదారెడ్డి పేర్కొన్నారు.

వేళలలో చేయబడిన మార్పులు ఆందోళనకు దోహదం చేస్తాయన్న విషయం తాను అంగీకరించకలేనని శ్రీ షా పేర్కొన్నారు.

జలంధర్‌లో సాగుచేస్తున్న కొత్తరకం బంగాళాదుంప పంటను గురించి పార్లమెంటు సభ్యులు కొందరికి వివరించబడుతున్న దృశ్యం

పాకీలను విస్మరించిన పాకిస్తాన్ ప్రభుత్వం

కర్నాఫాలీ డామ్ వల్ల మునిగే ప్రాంతాలకు నష్టపరిహారం చెల్లింపుకు నిరాకృతి

ఢిల్లీ తీవ్ర నిరసన తెలిపినట్టు లోకసభలో కె.ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17—

తూర్పు పాకిస్తాన్‌లోని కర్నాఫాలీ డామ్ నిర్మాణంవల్ల కొంత భారత భూభాగం మునిగిపోయినప్పటికీ, అందుకు సంబంధించి పాకిస్తాన్ ఇంత వరకు ఎట్టి నష్టపరిహారాన్ని చెల్లించకపోవడం పట్ల ఇండియా పాకిస్తాన్‌కు తీవ్ర నిరసనను తెలియజేసింది.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో శ్రీ ఎస్. శ్రీరామరెడ్డికి ఈ విషయాన్ని తెలియజేశారు.

ఇండియాతో విరిష్టంగా ఒడంబడిక ఏర్పరచుకున్నప్పటికీ. విద్యుత్ శక్తి, నీరు వంటివి విషయంలో తన హామీలను పాకిస్తాన్ పాటించలేదని ఆయన చెప్పారు. త్రిపుర, అస్సాంలకు సప్లయి చేయడానికి ఆ విద్యుత్ శక్తి అవసరమని డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు.

ఫరక్కా బరాజ్ విషయమై ప్రస్తుతం జరుగుతున్న ద్వైపాక్షిక సంభాషణలలో ఈ అంశాన్ని చర్చిస్తున్నట్టు డాక్టర్ కె.ఎల్. రావు తెలియజేశారు.

తీస్తా నదిపై ఒక బరాజ్ నిర్మాణం విషయాన్ని సాంకేతిక స్థాయిలో పాకిస్తాన్‌తో ఇండియా చర్చిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఈ సమస్యను, రాజకీయ సమస్యగా పాకిస్తాన్ చేస్తున్నదా అని ప్రశ్నించగా, సాంకేతిక స్థాయి సమావేశంలో ఎట్టి రాజకీయ సమస్యలను చర్చించడానికి అనుమతించడం జరగదని డాక్టర్ కె. ఎల్. రావు స్పష్టం చేశారు.

అంతకుముందు శ్రీ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఇరిగేషన్‌శాఖ ఉపమంత్రి శ్రీ సిద్ధేశ్వర్‌ప్రసాద్ సమాధానమిస్తూ, నిర్మించ సంకల్పించిన వద్మా బరాజ్ విషయమై ఇరుపక్షం అధికారులు ప్రస్తుతం చర్చిస్తున్నారని. ఆ ప్రాజెక్టు గురించి ఇంతకు మించి వివరాలుచెప్పడం ప్రస్తుతంసాధ్యం కాదని తెలియజేశారు.

డామ్ నిర్మాణంవల్ల మునిగిపోయే భారత భూభాగానికి సక్రమంగా నష్టపరిహారం చెల్లించే షరతుపై కర్నాఫాలీనదిపైడామ్ నిర్మాణానికి పాకిస్తాన్‌కు ఇండియా తన అంగీకారాన్ని తెలిపినదని, డామ్‌నుంచి ఉత్పత్తికాగల విద్యుత్శక్తిలో కొంత భాగాన్ని అస్సాం, త్రిపురలలో వినియోగానికి ఇండియాకు ఇవ్వాలనికూడా అంగీకరించడం జరిగిందని మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వివరించారు. కర్నాఫాలీ నదీజలాలను పూర్తిగా వినియోగించుకొనడానికి ఇండియాకు అధికారమున్నదని. అయితే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిన తరువాత పాకిస్తాన్ లోగడ ఇచ్చిన హామీలను విస్మరిం నదని ఆయన చెప్పారు.

వరదల హెచ్చరిక కేంద్రాలు

కేంద్రమంత్రి కె. ఎల్, రావు వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 — వరదలగురించి ముందుగా హెచ్చరిక చేయడానికి మధ్యప్రదేశ్‌లో ఆరు వైర్‌లెస్ కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్టు కేంద్ర నీటి పారుదలశాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్, రావు కూడా రాజ్యసభలో తెలిపారు.

రాజ్యసభలో వాలుగు గంటలసేపు జరిగిన చర్చ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాలను పాట్నా, లక్నో, సూరత్, జల్‌పైగురి ప్రాంతంలో నెలకొల్పడం జరగగలదని అన్నారు.

"కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా గవర్నర్ల వినియోగం"

జనసంఘం ఆరోపణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17— కేంద్ర - రాష్ట్రాలకు మధ్య సంబంధించిన సమస్యలపై తగు సిఫారసులు చేయడానికి రాజ్యాంగంలోని 263 ఆర్టికల్ క్రింద ఒక సంఘాన్ని రాష్ట్రపతి ఏర్పాటుచేయవలసిన సమయం ఆసన్నమైనదని భారతీయ జనసంఘం అభిప్రాయపడుతున్నది.

గత 20 నెలల అనుభవాలను పరిశీలించి రాష్ట్రపతి తన అధికారాలను వినియోగించాలని పార్టీ వర్కింగ్‌కమిటీ నిన్న ఇక్కడ ఒక తీర్మానంలో కోరారు.

సాధారణ ఎన్నికలు జరిగిన తరువాత కాలంలో రాష్ట్రాలకు సంబంధించిన సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు సవ్యంగాలేదనికూడా జనసంఘం అభిప్రాయపడింది.

రాష్ట్రాలపట్ల పక్షపాత ధోరణిని అవలంబించడానికి రాష్ట్ర గవర్నర్లను ముఖ్య సాధనాలుగా కేంద్ర ప్రభుత్వం వినియోగించడం మిక్కిలి దురదృష్టకరమని ఆ తీర్మానంలో జనసంఘం ఆరోపించింది.

అసలు గవర్నర్ వ్యవస్థకంతకూడా పక్షపాత దృష్టితోనే జరుగుతున్నట్టు జనసంఘం ఆరోపించింది.

ఇందుకు ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ పంజాబ్, హరియానా, కేరళలలో పరిస్థితిని ఉదహరించడం జరిగింది.

పార్లమెంటు సంప్రతింపుల సంఘాలు

ప్రతిష్టంభన తొలగింపుపై ప్రధానితో ప్రతిపక్ష నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17—పార్లమెంటు సంప్రతింపుల సంఘం కార్యక్రమాలలో ఏర్పడిన "ప్రతిష్టంభన" గురించి ప్రతిపక్ష నాయకులు నిన్న ప్రధానితో చర్చలు జరిపారు.

ఒక గంటసేపు జరిగిన చర్చల సందర్భంగా ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్, హోం మంత్రి శ్రీ వై. బి. చావన్, కార్మిక శాఖ మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్‌హాథీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాంసుభగ్‌సింగ్ కూడా హాజరయారు.

లాంఛనప్రాయమైన సంప్రతింపుల సంఘం అను పదంలో లాంఛనప్రాయమైన అన్న శబ్దాన్ని తొలగించారని, పార్లమెంటరీ సంఘాలను మరి కొన్నింటిని నియమించాలని అవి ఇంకా ప్రయోజనకరంగా పని చేసే విధంగా అదనపు అధికారాలు ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు సూచించినట్టు తెలుస్తున్నది.

గ్రామస్తులందరికీ గృహవసతి

గాంధీజీ శతజయంతి సంవత్సరంలో కార్యక్రమంపట్ల మంత్రి శ్రీ జగన్నాథరావు వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17—గాంధీ శతజయంత్యుత్సవ సంవత్సరం కాలంలో గ్రామస్తులందరికి గృహవసతి సమకూర్చే నిమిత్తం, ప్రతి రాష్ట్రంలోను కొన్ని గ్రామాలను ఎన్నికచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు తాము సూచించడం జరిగినదని. కేంద్ర హోసింగ్, సప్లయి శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు నిన్న పార్లమెంటు సభ్యులు ఇషాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్ సరిహద్దులోని సోకారి నుంచి, నేపాల్‌లోని పోకారాకు కారులు ప్రయాణించడానికి వీలయ్యే 205 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తి కాగలదని మంత్రి శ్రీ జగన్నాథరావు తెలిపారు.

ప్రముఖ జాగీర్దార్ నవాబ్ జహీర్‌యార్‌జంగ్ మృతి

హైదరాబాద్, డిసెంబరు 17— హైదరాబాద్‌లో ప్రముఖ జాగీర్దార్ నవాబ్ జహీర్ యార్ జంగ్ నిన్న ఉదయం ఇక్కడ చనిపోయారు.

ఆయన వయస్సు 58 సంవత్సరాలు. చట్టాకి నవాబ్ మంత్రివర్గంలో ఆయన మంత్రిగా పనిచేశారు.

నిన్న సాయంత్రం జరిగిన ఆయన అంత్యక్రియలకు నైజాం నవాబు కూడా హాజరయారు.

విద్యార్థుల అల్లరులు

కాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గ సమావేశంలో అసంపూర్తి చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17— క్రమంగా ఎక్కువ అవుతున్న విద్యార్థుల అల్లరులు, వాటి నరికట్టడానికి తీసికొనవలసిన చర్యల గురించికాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గం అసంపూర్తిగా చర్చించింది.

శ్రీమతి తారకేశ్వరీ సిన్హా చర్చను లేక నెత్తారు. విద్యార్థుల అల్లరి సమస్య తీవ్ర పరిస్థితులను కల్పిస్తున్నదని,తగిన వ్యవధిలోనే జోక్యం చేసుకుని పరిష్కరించాలని ఆమె అన్నారు

"ఈ సమస్య ఆర్థిక, సాంఘిక, రాజకీయ కారణాలతో ముడిపడివున్నది. ఇటీవల ఒకచోట మంత్రి స్నాతకోపన్యాసం సందర్భంగా విద్యార్థులు గొడవచేసి ఉద్యోగాలు కావాలని వినాదాలు చేయడం మనం గమనించాలి" అని ఆమె పేర్కొన్నారు.

గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాలకు యూనివర్శిటీ పాలక మండలులలో ప్రాతినిధ్యం వుండాలని. విద్యార్థులకు ఉద్యోగావకాశాల కల్పనలో విద్యా సహాయ సంస్థలు తోడ్పడాలని ఆమె సూచించారు. ప్రభుత్వం పరిశీలనలు కలసి ఉద్యోగావకాశాల కల్పన కార్యక్రమాన్ని రూపొందించాలని, దీనికి యూనివర్శిటీల సహకారం కూడా అవసరమని ఆమె అన్నారు, కొందరు విద్యార్థులకు మాత్రమే ఒక ఉపాధ్యాయుని బాధ్యునిగా నియమించి ఆ విద్యార్థుల చర్యలపై వారు నిఘావేసి వుండేట్టు చూడాలని ఆమె చెప్పారు.

56 లక్షల విలువగల ఆహారధాన్యాల స్వాధీనం

గత ఆరు నెలల కాలంలో నిఘా సంఘం చర్యలపై శ్రీ బి. గురునాథరావు వివరణ

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 17—

రాష్ట్ర పౌర సరఫరా శాఖవారి నిఘా సంఘం గత నెలలో 5-64 లక్షల విలువగల ఆహారధాన్యాలు వశపరచుకొన్నట్టు తెలుస్తున్నది. దీనితో గత ఆరు నెలల కాలంలోను వీరు 56 లక్షల విలువగల ఆహారధాన్యాలు స్వాధీనపరచుకొన్నారు.

నిఘా సంఘం పునర్వ్యవస్థీకరణ అనంతరం గత కొద్దినెలల కాలంలోను 775 మందిని అరెస్టుచేసినట్టు నిఘాసంఘం సూపరింటెండెంట్ శ్రీ బి. గురునాథరావు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

నవంబర్ నెలలో అంతర్రాష్ట్ర సరిహద్దులలో ఆహారధాన్యాల దొంగరవాణా సాగిస్తున్న 215 మందితో సహా మొత్తం 292 మంది వ్యక్తులను వివిధ వేరాలపై అరెస్టు చేసినట్టు ఆయన వివరించారు.

రైళ్ళపై జరిపిన 14 దాడులలో 85 మంది వ్యక్తుల అరెస్టు జరిగినట్టు ఆయన చెప్పారు. దీని మూలంగా చిత్తూరు, అనంతపూర్ జిల్లాలలో రైళ్ళ ద్వారా దొంగ రవాణా తగ్గినట్టు ఆయన చెప్పారు.

గత నెలలో మైసూరుకు దొంగతనంగా బియ్యం రవాణా చేస్తున్న నాలుగు లారీలను పట్టుకొనడంలో నిఘాసంఘం అధికారులు విజయం పొందినట్టు ఆయనచెప్పారు. ఈ లారీలతోపాటు అధికారులు 45 ఎడ్లబండ్లను, 24 ఒంటెలను, తొమ్మిది సైకిళ్ళను పట్టుకొన్నారు.

చౌక డిపోలపై నిఘావేసి వుంచిన అధికారులు గత నెలలో ఆరు డిపోలను విచారణలపై వశపరచుకొన్నట్టు ఆయన చెప్పారు.

నవంబర్‌లో పట్టుకున్న 3,500 సైకిళ్ళు పైర్లను, ట్యూబులను సూపర్ బజారుకు అప్పగించినట్టు ఆయన వెల్లడించారు.

గత నెలలో 25 మంది దొంగ రవాణా సాగిస్తున్నవారితో సహా 45 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఆయన చెప్పారు.

అయూబ్ లండన్ ప్రయాణం రద్దు

కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి ఆయన హాజరు కాబోరట

కరాచీ, డిసెంబర్ 17— లండన్‌లో వచ్చే జనవరిలో జరగనున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ హాజరు కాబోరని నిన్న ఇక్కడ విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి.

పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి ప్రెసిడెంట్ బదులు విదేశాంగ మంత్రి అర్షద్ హుసేన్ నాయకత్వం వహించగలరని ఈ వర్గాలు సూచించాయి,

క్రిందటివారం ఢాకాలో జరిగిన గవర్నర్ల సమావేశంలో ఈ మేరకు నిర్ణయాన్ని గైకొన్నట్టు వారు పేర్కొన్నారు.

పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యాలయం వారం రోజులక్రితం ఒక ప్రకటన చేస్తూ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ జనవరి మధ్యలో పశ్చిమ ఆఫ్రికా పర్యటించిన తర్వాత డెడ్డాసుంచి లండన్ వెళ్ళగలరని తెలియజేసింది.

మీర్‌వాయజ్ యూసఫ్ షా మృత దేహం

శ్రీనగర్‌కు కొనిరావడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి

న్యూఢిల్లీ. డిసెంబర్ 17— కాశ్మీర్ మాజీ మతాధికారి స్వర్గీయ మీర్‌వాయజ్ యూసఫ్ షా మృతదేహాన్ని ముజఫరాబాద్ నుంచి శ్రీనగర్ తీసుకురావడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతించింది.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అర్షద్ హుసేన్ లాహోర్‌లో పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఈ విషయంలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలుగజేయగలదని చెప్పారు.

మృతదేహాన్ని తెచ్చే నిమిత్తం పాకిస్తాన్ వెళ్ళదలచుకున్న యూసఫ్‌షా బంధువులు కూడా అన్ని సౌకర్యాలు కలిగిందగలమని ఆయన చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసిన వార్తను బట్టి తెలుస్తున్నది.

యూసఫ్‌షా మృతదేహాన్ని శ్రీనగర్ తీసుకువెళ్ళడానికి అనుమతించాలని అయూబ్‌కు మౌల్వీ మహమ్మద్ ఫరూక్ తండ్రి మూలకంగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ డి. వి. రావు మృతి

హైదరాబాద్, డిసెంబర్ 17— హైదరాబాద్ రాష్ట్ర మాజీ చీఫ్ ఇంజనీరు శ్రీ డి. వి. రావు నిన్నసాయంత్రం ఇక్కడ గాంధీ ఆస్పత్రిలో మృతిచెందారు.

ఆయన వయస్సు 68 సంవత్సరాలు. దీర్ఘవ్యాధితో ఆయన కొంత కాలంగా బాధపడుతున్నారు. గత ఆదివారంనాడు ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు, ఎదుగుదు కుమారులు వున్నారు.

ఉత్తరప్రదేశ్ ఉపాధ్యాయుల సమ్మె

పరిష్కారానికి రాజ్యసభలో శ్రీ రాజ్‌నారాయణ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 — కొఠారి కమిషన్ సిఫారసులను దశలవారీగా అమలు జరిపేందుకు ప్రభుత్వం రెండుకోట్ల అయిదులక్షల రూపాయలు యిచ్చి ప్రాథమికపై ఉత్తరప్రదేశ్‌లోని ఉపాధ్యాయుల సమ్మె పరిష్కరించాలని ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ నిన్న రాజ్యసభలో సూచించారు.

ఈ మొత్తం వ్యయం ప్రభుత్వం భరించగల స్థితిలో వుంటుందని, తమ కోర్కెలను నెరవేర్చితే సంవత్సరానికి ఏడుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెప్పే వాదనను ఉపాధ్యాయులు విరాకరిస్తున్నారని ఆయన చెప్పారు.

శ్రీ రాజ్‌నారాయణ్ సూచనను మిగిలిన ప్రతిపక్ష సభ్యులు బలపరచగా, ఉత్తరప్రదేశ్ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ సమ్మె పరిస్థితిపై చర్చ జరగాలని కోరారు.

పరిష్కారాన్ని కుదర్చడానికి తనవంతుకు బదిలి ఉపయోగించమని శ్రీ రాజ్‌నారాయణ్ అధ్యక్షుడు శ్రీ వి. వి. గిరికి విజ్ఞప్తి చేశారు.

సుమారు పదివేల మంది ఉపాధ్యాయులను అరెస్టుచేసి జైలులో పెట్టారని, ఉద్రిక్త పరిస్థితి పోవాలని ఆయనచెప్పారు.

పారిస్ శాంతి చర్చలకు రౌండ్‌టేబుల్ సభ

ఉత్తర వియత్నాం కొత్త ప్రతిపాదన

పారిస్, డిసెంబర్ 17—

పారిస్ చర్చలకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటుచేయాలని ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సమాఖ్య ప్రతిపాదించినట్టు నిన్న ఇక్కడ హానోయ్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు

ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం జారీ చేసిన ప్రకటన ఇంకా ఇలా తెల్పుతున్నది.

"మేము క్రిందటి శుక్రవారంనాడే ఈ ప్రతిపాదన చేశాము. కాని అమెరికా, సైగాన్‌లు ఇంతవరకు తమ మొండివైఖరిని విడనాడలేదు. అవి తమ అర్థరహితమైన సూచనలనే నెగ్గించుకొనాలని ప్రయత్నిస్తున్నాయి.

నవంబర్ ఆరవతేదీన ప్రారంభం కావలసిన నాలు పక్షాల సమావేశానికి అవి విఘాతం కల్గిస్తున్నాయి.

"నాల్గుపక్షాల ప్రతినిధులు రౌండ్‌టేబుల్ వద్ద తమకునచ్చిన స్థానాలలో ఆసీనులు కావాలని ప్రతిపాదించడానికి ఉత్తర వియత్నాం, ఫ్రంట్ అంగీకరించాయి."

పారిస్‌కు సైగాన్ కమ్యూనిస్టు ప్రతినిధివర్గం రాక

పారిస్, డిసెంబర్ 17—వియత్నాంగ్ రాజకీయ విభాగమైన జాతీయ విమోచన సమాఖ్య సంస్థమైన ప్రతినిధివర్గం వియత్నాం విస్తృత శాంతి సమావేశంలో పాల్గొనడానికి నిన్న ఇక్కడికి వచ్చింది.

శ్రీ ట్రాన్ బూకియమ్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకుడు. ఈయన వయస్సు 47 సంవత్సరాలు. న్యాయవాది. సమాఖ్య విదేశ వ్యవహారాల విభాగానికి అధిపతి.

శ్రీ ట్రాన్ విమాన్రయంలో ఒక ప్రకటన చేస్తూ, అమెరికా, సైగాన్ ప్రభుత్వాలు కాలహరణ కావించడానికి ఎన్నో కుంతంత్రాలను అవలంబిస్తున్నప్పటికీ వియత్నాం విస్తృత శాంతిసమావేశం వీలైనంత త్వరలో ప్రారంభంకావడానికి వీలుగా నూతన ప్రతినిధివర్గాన్ని పంపడానికి సమాఖ్య నిశ్చయించినట్టు తెలియజేశారు.

దక్షిణ వియత్నాం ప్రజల శాంతి, స్వాతంత్ర్య ప్రియత్వానికి అనుగుణంగా న్యాయమైన రాజకీయ పరిష్కారాన్ని అన్వేషించే దృష్టితో తత్సంబంధమైన పక్షాలతో చర్చలు జరపడానికి ఫ్రంట్ సంసిద్ధంగా వున్నట్టు శ్రీ ట్రాన్ ఉద్ఘాటించారు.

ఇతర పక్షాలతో సమానస్థాయికి స్వతంత్ర పక్షంగా దక్షిణ వియత్నాం సమస్యలన్నిటిపై సంపూర్ణమైన అధికారంతో శాంతి చర్చలలో పాల్గొనడానికి ఫ్రంట్ కృతనిశ్చయమై వున్నట్టు ఆయన స్పష్టం చేశారు.

అమెరికా, దక్షిణ వియత్నాం ప్రతినిధుల చర్చలు

అమెరికా, దక్షిణ వియత్నాం ప్రభుత్వ ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై, వియత్నాం విస్తృతశాంతి సమావేశానికి చేయదగు ఏర్పాట్లు గురించి చర్చించారు. అమెరికా రక్షణ మంత్రి శ్రీ క్లార్క్‌క్లిఫర్డ్ చేసిన విమర్శల దృష్ట్యా ఈ చర్చలు జరిగాయి.

శ్రీ క్లిఫర్డ్ వాషింగ్టన్ టెలివిజన్ ఇంటర్వ్యూలో మొన్న మాట్లాడుతూ, పారిస్ చర్చలు ప్రారంభం కావడంలో ఆలస్యానికి అమెరికా బాధ్యురాలు కాదని, సైగాన్, హానోయ్‌ల వైఖరులే అందుకు కారణమని వ్యాఖ్యానించారు.

దక్షిణ వియత్నాం వైస్-ప్రెసిడెంట్ గుయన్ కావో కీ తన తీవ్ర విరసన తెల్పుతూ ఇలా అన్నారు:

"శ్రీ క్లిఫర్డ్ ప్రకటనను నేను అర్థం చేసుకొనలేను. ఆయన తగని సమయంలో తగని విషయాన్ని చెప్పడంలో సమర్థుడుగా వున్నట్టు కనిపిస్తున్నది.

"మేము ఇక్కడికి వచ్చి ఒక వారం రోజులు అయింది. అమెరికన్ ప్రతినిధి వర్గంతో చర్చలు జరిపి పరిష్కారాన్ని కనుగొనడానికి తీవ్రప్రయత్నాలు చేస్తున్నాము. మేము పెక్కు ప్రతిపాదనలు రూపొందించి వాటిని మేము అమోదించాము. ప్రస్తుతం మహత్వ అభిప్రాయ భేదాలు పున్నట్టుగా నాకు తెలియదు."

దక్షిణ వియత్నాం పై ఖరి

సైగాన్, డిసెంబరు 17—

శాంతికి నష్టంగా తమ భూభాగంలో ఎటి కమ్యూనిస్టు సంస్థనైనా తాము గుర్తింపబోమని నిన్న దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ గుయన్‌వాన్ థియూ ప్రకటించారు.

మొత్తం 31 రాష్ట్రాల నుంచి 86 మంది ప్రతినిధులు హాజరైన కమ్యూనిస్

ఉస్మానియా యూనివర్శిటీలో అణుశాస్త్ర విభాగం

— వైస్-ఛాన్సలర్ డి. ఎస్. రెడ్డి వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 17—

రజత సంవత్సరం జరిగే స్వర్ణోత్సవాల స్మారకచిహ్నంగా త్వరలోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అణు రియాక్టర్ సౌకర్యం కలిగిన అణుశాస్త్ర విభాగం ఏర్పాటు చేయనున్నట్టు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ డి ఎస్ రెడ్డి నేడిక్కడ చెప్పారు

ఒక ఇంటర్వ్యూలో డాక్టర్ రెడ్డి ఈ విషయం చెప్పారు. ఆగ్నేయ ఆసియాలోని విద్యాసంస్థలలో ఇటువంటి విభాగం ఏర్పాటుచేయడంలో ఇదే ప్రథమ ప్రాజక్టు అని కూడా ఆయన చెప్పారు.

నైజాం ధర్మకర్తృత్వసంఘంవారాగానం చేసిన కోటి రూపాయల విరాళంతో ఈ ప్రాజక్టు ప్రారంభింపనున్నట్టు కూడా ఆయన చెప్పారు. ఫోర్డుఫౌండేషన్ సంస్థ, కేంద్ర ప్రభుత్వం, విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ల నుంచి కూడా అదనపు నిధులు లభిస్తాయని ఆశిస్తున్నట్టు డాక్టరు రెడ్డి తెలియజేశారు. కొన్ని విదేశాలు కూడా సహాయం చేయవచ్చునని భావిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

ఈ విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు పథకాన్ని అణుశక్తి కమిషన్ అధ్యక్షులు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ రూపొందించుతున్నారని కూడా డాక్టర్ రెడ్డి తెలియజేశారు. కొద్ది వారాలలో అది పూర్తి అవుతుందని కూడా చెప్పారు.

గత రెండు సంవత్సరాలలో కొద్దిమంది శాస్త్రవేత్తలను ఉన్నత శిక్షణకొరకు నైజాం ధర్మకర్తృత్వసంఘంవిదేశాలకు పంపించిందని, వారు తిరిగివచ్చిన తరువాత ఈ విభాగం బాధ్యత నిర్వహిస్తారని డాక్టర్ రెడ్డి తెలియజేశారు.

విశాఖ వద్ద సముద్రతీరం కోత

నివారణ పని రాష్ట్రం చేపట్టినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17—

విశాఖపట్టణంవద్ద సముద్రపు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని సాంకేతిక నిపుణులు ఇటీవలే పరిశీలించారని, కోతకు తీవ్రంగా గురయిన 1100 అడుగుల పొడవు ప్రాంతాన్ని రక్షించేకార్యక్రమంలో వీరి సిఫార్సులను వెంటనే అమలు పరచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించామని కేంద్ర ఇరిగేషన్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ రాజ్యసభలో చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం.వి. భద్రం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ ప్రసాద్ సముద్ర కోత నుంచి తీరాన్ని రక్షించే కార్యక్రమం చురుకుగా సాగుతున్నట్టు చెప్పారు.

విశాఖపట్టణం పోర్టుట్రస్టు అధికారులు ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు 45 లక్షల ఘనపుటడుగుల ఇసుకను త్రవ్వించినట్టు డిప్యూటీ మంత్రి చెప్పారు.

మరొక పార్టిడెజర్‌ను తెప్పించి పని చేయించాలని వారు ఆలోచిస్తున్నారని ఆయన చెప్పారు. రెండవ డ్రెడ్జర్ కూడా పనిచేయడం ప్రారంభించిన పక్షంలో సంవత్సరానికి 120 లక్షల ఘనపుటడుగుల ఇసుకను త్రవ్వడం సాధ్యంకాగలదని ఆయన అన్నారు. దానిలో నిపుణులు సూచించిన లక్ష్యం నెరవేరగలదని ఆయన వెల్లడించారు

రావల్పిండి సమీపంలో ఊరేగింపుదార్ల అరెస్టు

పౌరహక్కుల పునరుద్ధరణకై ప్రదర్శన

రావల్పిండి. డిసెంబరు 16 — రావల్పిండికి దక్షిణంగా ముప్పయిమైళ్ళ దూరంలో వున్న గుజరన్‌వాలా వద్ద ఊరేగింపులో పాల్గొన్న వారినందరినీ విన్న పోలీసులు అరెస్టు చేశారు.

ఈ ఊరేగింపును పాకిస్తాన్ ప్రజాస్వామిక ఉద్యమం ఏర్పాటు చేసింది.

పౌర హక్కులను పునరుద్ధరించాలని వ్రాసిన అట్టలను ప్రదర్శకులు పట్టుకున్నారు నిషేధాజ్ఞలను ధిక్కరించారనే ఆరోపణపై వారందరినీ అరెస్టు చేశారు.

లోకసభలో హక్కుల తీర్మానం

స్పీకర్ నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 16 — మార్క్సిస్టు కమ్యూనిస్టు పక్ష సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బసు లేవనెత్తిన సభాహక్కుల సమస్యపై తన నిర్ణయాన్ని లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నేడు వాయిదావేశారు.

శ్రీ బసు ప్రసంగిస్తూ ఒరిస్సాలోని అలర పరిస్థితిని పరిశీలించడానికి తాను మరి ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు ఒరిస్సా వెళ్ళినప్పుడు పోలీసు గూఢచారిశాఖకు చెందిన వారు తమను వెంబడించారని, అందుమూలంగా తమ కార్యక్రమానికి అంతరాయం కలిగిందని చెప్పారు.

ఒరిస్సా ప్రభుత్వం ప్రవర్తన సభ్యుల హక్కులకు భంగం కలిగించేదిగా వుందని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టు పక్షసభ్యుడు శ్రీ హిరేన్ ముఖర్జీ అయితు బలపర్చారు. స్వతంత్ర పార్టీ పక్షనాయకుడు ఆచార్యరంగా మాట్లాడుతూ, పోలీసులు వెంటాడడం కొత్తది కాదని, ఎరిస్సాలోని అది జరుగుతున్నదని చెప్పారు. సభలో తీసుకురాదగిన సమస్యకాదని తాను భావిస్తున్నానని కూడా ఆయన చెప్పారు.

త్రివేండ్రం కేంద్ర ఉన్నత పాఠశాల వద్ద హిందీ భాషను ప్రవేశపెట్టడానికి నిరసనగా పికెటింగ్ చేస్తున్న 13 మంది కాలేజి విద్యార్థులను పోలీసులు డిసెంబరు 16వ తేదీన తొలగించారు.

అదాయపు పన్ను పరిమితి హెచ్చింపుకు శ్రీ మురార్జీ తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17—అదాయపు పన్ను మినహాయింపు పరిమితి రు. 4000 నుంచి అరువేలకు హెచ్చించాలని ఒక కాంగ్రెసు సభ్యుడు చేసిన సూచనను ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు త్రోసిపుచ్చారు.

అదాయపు పన్ను బకాయిలను ఎక్కువగా వసూలు చేసే నిమిత్తం అదాయపు పన్ను పరిమితిని వార్షిక వేతనం సుమారు 6800లకు ప్రభుత్వం పెంచగలదా అని శ్రీ సి.డి. పాండే ఆర్థిక మంత్రిని ప్రశ్నించారు.

సభ్యుని సూచనను తాము పూర్తిగా తిరస్కరిస్తున్నట్టు శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటించారు.

బీహార్‌లో కాంగ్రెసు ఎన్నికల ప్రచారం బాధ్యత

శ్రీ ఎస్. కె. పాటిల్‌కు అధిష్ఠానవర్గం అప్పగించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17— బీహార్ మధ్యంతర ఎన్నికల రంగంనుంచి ఉన్నత శ్రేణి నాయకులను వైదొలగించిన ఫలితంగా, రాష్ట్రంలో పార్టీ ఎన్నికల ప్రచారార్థం పర్యవేక్షణ బాధ్యతను శ్రీ ఎస్. కె. పాటిల్‌కు కాంగ్రెసు అధిష్ఠానవర్గం అప్పగించవచ్చునని తెలుస్తున్నది.

ఈ బాధ్యతను అప్పగించడానికి ఒకానొక దశలో శ్రీ జగ్‌జీవన్‌రామ్, డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్‌ల పేర్లను సూచించడం జరిగింది. అయితే జగ్‌జీవన్‌రామ్ అందుకు అంగీకరించలేదట.

డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్‌కూడా ఈ బాధ్యతను స్వీకరించకపోవచ్చునని ఆయనసన్నిహితులు తెలిపారు.

"శ్రీ మురార్జీ దేశాయ్‌కి క్షమాపణ చెప్పే సమస్యే లేదు"

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ మోహన్ ధారియా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 17— ఈ నెలరంభంలో సభలో తనకు, ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్‌కి మధ్య తీవ్రంగా వాగ్వివాదం జరిగిన సందర్భంగా, ఉపప్రధానికి తాను విచారం తెలపడం లేదా క్షమాపణ చెప్పుకొనే సమస్యేలేదని కాంగ్రెసుసభ్యుడు శ్రీ మోహన్ ధారియా నేడు రాజ్యసభలో స్పష్టంచేశారు.

బ్యాంకింగ్ చట్టం సవరణబిల్లుపై చర్చ జరిగినప్పుడు శ్రీ ధారియా, శ్రీ మురార్జీ దేశాయ్‌లు పరుష వ్యాక్యాలతో వ్యక్తిగత విమర్శలకు దిగడం జరిగింది. విన్న ఈ విషయం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో చర్చకువచ్చింది,

వాగ్వివాదం జరిగిన తరువాత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమను పిలిపించిన విషయం వాస్తవమేనని, ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్ క్షమాపణ కోరుతూ మాట్లాడినందుకు తానుకూడా తీవ్రంగా వాగ్వివాదానికి దిగవలసివచ్చిందని ప్రధానికి తాను చెప్పానని, అయితే క్షమాపణగాని, లేదా విచారంగాని తెలిపే సమస్యే లేదని శ్రీ ధారియా చెప్పారు.

లోగడ ఇదే విధమైన సందర్భంలో, వాణిజ్య మంత్రికి, ప్రధానికి తాము క్షమాపణ తెలియచేసినట్టు వచ్చిన వార్తలను తొలుత శ్రీ ఎమ్. పి. భార్గవా, కుమారి శాంతా వశిష్ఠ (కాంగ్రెసు సభ్యులు) త్రోసిపుచ్చారు.

నక్సలైట్స్ కార్యకలాపాలు

మహారాష్ట్ర స్వతంత్ర పార్టీ విమర్శ

బొంబాయి, డిసెంబర్ 17— మావో సిద్ధాంతాల వల్ల ప్రేరేపితులై మహారాష్ట్రలో నక్సల్‌బారీ తరహా ఉద్యమాన్ని, దౌర్జన్య చర్యలను సృష్టించడానికి యత్నిస్తున్న ప్రజల చర్యను మహారాష్ట్ర స్వతంత్ర పార్టీ నిన్న తీవ్రంగా ఖండించింది.

మహారాష్ట్ర స్వతంత్ర పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ మధుమేహతా నిన్న ఒక ప్రకటనచేస్తూ, విద్రోహులు జాతి వ్యతిరేక కార్యకలాపాలను మహారాష్ట్రలో ప్రారంభిస్తే మహారాష్ట్ర ప్రజలు చూస్తూ సహించజాలరని, సవాల్‌ను ధైర్య స్థైర్యాలతో ఎదుర్కొనగలరని హెచ్చరించారు.

బుధవారంనాడు మావో డిప్టిబొమ్మను బహిరంగంగా దగ్ధంచేయనున్నట్టు ఆయన ప్రకటించారు.

బొంబాయిలోని కొన్ని భవనాలపై మావో వినాదాలుగల పోస్టర్లు, పెయింటింగ్ కనవచ్చిన దృష్ట్యా, నగరంలో నక్సలైట్స్ కార్యకలాపాలు ప్రారంభమైనవా అన్న విషయాన్ని తెలుసుకొనడానికి బొంబాయి పోలీసులు తమ దర్యాప్తు ప్రారంభించారు.

అంతర్జాతీయ బౌద్ధ సౌభ్రాత్ర సంఘం అధ్యక్షులు రెవరెండ్ సోయా ఇవాయా ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధితో సమాలోచనలు జరిపినప్పటి చిత్రం

బిర్లా భవనంలో గాంధీజీ స్మారక చిహ్నం సమస్య

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ జనరల్ బాడి సమావేశంలో నిర్ణయించాలని ప్రధాని సూచన

శ్రీ శశిభూషణ్ నిరాహారదీక్షను విరమించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16—

గాంధీజీని హత్యచేసిన స్థలంలో ఎట్టి స్మారకచిహ్నం నెలకొల్పవలసినది, బిర్లా భవనంలో ఎంతవరకు స్వాధీనపరచుకొనవలసింది కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం, జనరల్ బాడి సంయుక్త సమావేశంలో నిర్ణయించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు సూచించారు.

ఈ సమస్యపై చర్చలు జరిపేలోపు కాంగ్రెసు సభ్యుడు శ్రీ శశిభూషణ్ తన నిరాహారదీక్షను విరమించాలని ప్రధాని కోరారు. బిర్లా భవనాన్ని ప్రభుత్వం స్వాధీన పరచుకొని జాతీయ స్మారక చిహ్నంగా అభివృద్ధి పరచాలని కోరుతూ, కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ శశిభూషణ్ నిరాహారదీక్షను ప్రారంభించారు.

శ్రీ శశిభూషణ్ నిరశనదీక్ష

న్యూఢిల్లీ, డిసెంబరు 16 — బిర్లాభవనాన్ని నేషనల్ మ్యూజియంగా మార్చుచేయాలని కోరుతూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ శశిభూషణ్ నిరవధిక నిరశనదీక్షను ప్రారంభించడం పట్ల కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నేడు తన అసమ్మతిని వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది,

ఈ కోర్కె సాధనసిమిత్తం నిరశనదీక్ష ప్రారంభింపవలదని, ఇతర మార్గాల ద్వారా ప్రయత్నించాలని తాము శ్రీ శశిభూషణ్‌కు తెలియజేసి, నిరసనదీక్ష విరమింపజేసే బాధ్యతను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్‌కు అప్పగించాలని నిర్ణయించారు.

కాంగ్రెసు సభ్యులు అట్టి నిరశన దీక్షను ప్రారంభించడాన్ని పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

రాజ్యసభలో బ్యాంకింగ్ చట్టం సవరణ బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో ఇద్దరు "యంగ్ టర్క్"లు శ్రీ మోహన్ ధారియా, శ్రీ చంద్రశేఖర్‌లు, ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌తో సంఘర్షణకు దిగిన విషయాన్ని కూడా కార్యవర్గం చర్చించింది.

శ్రీ దేశాయ్‌పై శ్రీ మోహన్ ధారియా తీవ్రంగా విమర్శ సాగించడంవల్ల సభ్యులు అసమ్మతి ప్రకటించారు,

డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ ఇప్పటికే శ్రీ మోహన్ ధారియాను కలుసుకొని, భవిష్యత్తులో అట్టి విధంగా వ్యవహరించరాదని హెచ్చరించినట్టు ప్రధాని శ్రీమతి గాంధి నేడు కార్యవర్గానికి తెలియచేశారు. ఉప ప్రధాని శ్రీ మురార్జీకి ఆ సభ్యుడు త్వరలో తమ విచారం తెలుపగలరని కూడా ప్రధాని సూచించారు.

రాజ్యసభలో ఈ అంశాన్ని శ్రీ చంద్రశేఖర్ (కాంగ్రెసు) లేవనెత్తగా, శ్రీ మోహన్ ధారియా (కాంగ్రెసు), శ్రీ భూపేష్‌గుప్తాలు బలపరిచారు,

ప్రధాని ఈ విషయమై వెంటనే ఒక ప్రకటన చేయాలని శ్రీ చంద్రశేఖర్, శ్రీ మోహన్ ధారియాలు కోరారు.

జాతీయ మ్యూజియంగా బిర్లా భవనం మార్పిడి : పార్లమెంటు ఉభయ సభలలో విజ్ఞప్తి

బిర్లా భవనాన్ని జాతీయ మ్యూజియంగా మార్చు చేయాలని పార్లమెంటు ఉభయ సభలలోను నేడువలువురు విజ్ఞప్తి చేశారు.

శ్రీ శశిభూషణ్ ఇందుకొరకు నిరశన దీక్ష ప్రారంభించిన విషయాన్ని ఉదహరిస్తూ ఈ అంశాన్ని లోకసభలో శ్రీ హేమ్ బరువా లేవనెత్తారు. బిర్లా భవనాన్ని ప్రభుత్వం త్వరగా స్వాధీనం చేసుకోవాలని అయన సూచించగా, శ్రీ ఎస్, ఎం, బెనర్జీ, శ్రీ రాబీర్‌లు బలపరిచారు.

చెరకు, ప్రత్తికి గిట్టుబాటు ధరలు

నిర్ణయం సమస్య పరిశీలనకు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీచే ఉప సంఘాల ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16—

చెరకు, ప్రత్తి ఉత్పత్తిదారులకు చెల్లించవలసిన ధరలను గురించి పరిశీలించి రెండు రోజులలో నివేదికను సమర్పించడానికి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు రెండు ఉప సంఘాలను నియమించింది

ఈ సమస్యపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం కొద్దిసేపు చర్చించింది. రెండు ఉపసంఘాలను పార్టీ కార్యదర్శి శ్రీ శివాజీరావు దేశ్‌ముఖ్ కన్వీనర్‌గా ఉంటారు.

ప్రత్తి ఉత్పత్తిదారులకు గిట్టుబాటు అయిన ధరను సత్వరం నిర్ణయించాలని సిఫారసు చేస్తూ శ్రీ దేశ్‌ముఖ్ ఒక వివేదికను నేడు సమర్పించారు.

ప్రత్తి ధర నిర్ణయంపై ఏర్పాటుచేసిన ఉప సంఘంలో శ్రీ దినేష్ సింగ్, శ్రీ జి. ఎస్. ధిల్లాన్, శ్రీ సి. ఎం. కెదారియా, శ్రీ వి. జి. కులకర్ణి, శ్రీ ఎస్. వి. పాటిల్, శ్రీమతి శారదా ముఖర్జీ శ్రీ మద్ది సుదర్శనం సభ్యులుగా వున్నారు.

చెరకు ధరపై ఏర్పాటు చేసిన ఉప సంఘంలో శ్రీ జగ్‌జీవన్ రామ్, శ్రీ ఎ.పి. జైన్, శ్రీ విభూతిమిశ్ర శ్రీ కె. ఎస్. వాండే, శ్రీ కరణదర్‌సింగ్ శ్రీమతి సుచేతా కృపలానీ సభ్యులుగా వున్నారు.

కేంద్ర మాజీ ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. పి. జైన్ మాట్లాడుతూ ఈ సమస్యలు రాజకీయ సమస్యలుగా రూపొందాయని, ఇది దురదృష్టకరమని అన్నారు.

రాజకీయాలలో ప్రమేయం లేకుండా ఈ సమస్యలను పరిశీలించాలని ఆయన సూచించారు.

చెరకు విషయంలో యు. పి.లో గత సంవత్సరం క్వింటాల్‌కు 16 నుంచి 18 రూపాయల వరకు చెల్లించగా ఈ సంవత్సరం పది రూపాయల వరకు చెల్లించవచ్చునని అన్నారు.

నగరాలలో హెచ్చుగా కంట్రోల్ ధరకు పంచదారను విడుదలచేసి, గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడంవల్ల ఆయన విమర్శించారు.

నాగర్‌కోయిల్ నియోజక వర్గం ఉప ఎన్నిక

ఏడుగురు అభ్యర్థుల పోటీ

నాగర్‌కోయిల్, డిసెంబరు 16—నాగర్‌కోయిల్ నియోజకవర్గంలో లోకసభకు జరిగే ఉప ఎన్నికలో ఏడుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఉపసంహరణలకు నేడు అఖరు తేది ఇండిపెండెంట్ అభ్యర్థి డాక్టర్ మదియాస్‌కు దమ్మీ అభ్యర్థిగా వేసిన శ్రీ జి. క్రిస్టోవర్ నేడు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నాడు.

పోటీచేస్తున్న అభ్యర్థుల పేర్లు: శ్రీ కె. కామరాజ్ (మాజీ కాంగ్రెసు అధ్యక్షులు), శ్రీ ఎం. ఎం. అలి (లెఫ్టు కమ్యూనిస్టు) డాక్టర్ మథియాస్ (ఇండిపెండెంట్, డి. ఎం. కె. స్వతంత్ర పార్టీల మద్దతు ఉంది), శ్రీ పి. వివేకానంద (రిపబ్లికన్ పార్టీ), శ్రీ జె. దొరైస్వామి నాడర్, ఎస్. రాజగోపాలాచారి, శ్రీ టి.వి. అంగన చెట్టియార్ (అందరూ ఇండిపెండెంట్సు)

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నేసమణి మృతి చెందడంమూలంగా ఈ ఉపఎన్నిక జరుగుతున్నది. జనవరి 19వ తేదీన పోలింగు జరుగుతుంది.

గోధుమ ధర తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16—నేటినుంచి కేంద్రం, రాష్ట్రాలకు క్వింటాల్ గోధుమ 90 రూపాయలకు కాక 85 రూపాయలకు విక్రయిస్తుంది.

ఈ విషయం నేడొక అధికార ప్రకటనలో వెల్లడయింది.

పంజాబ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు

కేంద్ర ఎన్నికల కమిటీచే 99 స్థానాలకు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 16—పంజాబ్‌లో జరగబోయే మధ్యంతర ఎన్నికలలో నూట నాలుగు స్థానాలకు, అయిదు స్థానాలకు మినహా మిగిలిన అన్ని స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ నేడు నిర్ణయించింది.

హోషియార్‌పూర్ లోకసభ నియోజకవర్గం ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ యూస్‌ను కమిటీ నిర్ణయించింది,

ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పత్రికల వారితో మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిటీ సాధారణ విధానాన్నుసరించి ముగ్గురు పార్టీ నుంచి పోయి తిరిగి వచ్చిన వారికి టిక్కెట్లు యివ్వలేదని చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జయిల్ సింగ్, శ్రీ సత్యపాల్ మిత్తల్ (పీఠిదారు శాసనమండలి సభ్యులు)ను వచ్చే ఎన్నికలలో పోటీ చేయకూడదని నిర్ణయించినట్టు కూడా శ్రీ సాదిక్ అలీ తెలియజేశారు.

నేటి సమావేశానికి శ్రీమతి గాంధీ, శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్, శ్రీ రామ్ సుభగ్‌సింగ్‌లు హాజరయ్యారు.

బొంబాయిలో బాష్పవాయుప్రయోగం

బొంబాయి, డిసెంబరు 16—బొంబాయి విశ్వవిద్యాలయం వద్ద నేడు పోలీసులతో దాదాపు అయిదువేల మంది పురిసాకలలో నివసించేవారు 20 నిమిషాలసేపు సంఘర్షించారు.

ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళు, చెప్పులు, విసిరారు. అయితే బాష్పవాయువు ప్రయోగంతో ప్రదర్శకులు చెదరిపోయారు.

వచ్చే రెండు నెలలలో నగరంలోగల 18000 పాకలను తొలగించాలని ప్రభుత్వం తైకొన్న నిర్ణయానికి నిరసనగా నేడు ప్రదర్శన జరిగింది.

ప్రభుత్వ సెక్రటేరియట్‌ను ఆక్రమించాలని ప్రదర్శకులు ముందుగా నిర్ణయించుకున్నారు. అయితే పోలీసుల వలయాన్ని ఛేదించుకొని ముందుకు పోలేకపోయారు.

పెక్కు కార్లకు నష్టం జరిగింది. పది మందిని అరెస్టు చేశారు.

పి. టి. ఐ. ఉద్యోగుల యూనియన్‌ల సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ ఎస్.ఎం. బెనర్జీ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్. విశ్వాతన్ ఎన్నికయినారు.

కడప జిల్లాలో వజ్రాల గనులు

సమగ్ర పరిశోధన 1967 - 68 లో ప్రారంభమైనట్టు రాజ్యసభలో శ్రీ సేఠీ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 16—

ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో వజ్రాల కొరకు సమగ్ర పరిశోధన భారత భూగర్భ సర్వే శాఖ 1967-68 సంవత్సరంలో ప్రారంభించినట్టు కేంద్ర ఉక్కు-గనుల శాఖల స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు రాజ్య సభలో తెలియజేశారు

శ్రీ సర్దార్ రామ్‌సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, బంగినపల్లి, ముసిపడుగు, రామళ్ళకోట యాంబాయి ప్రాంతాలలోను, కర్నూలు పట్టణం-బోలారం మధ్య తుంగభద్ర కృష్ణా నదులవెంట 1967-68లో గుర్తింపులు జరిగాయని మంత్రి తెలియజేశారు.

ఈ పరిశోధన సందర్భంలో 1968 జనవరిలో మునిమడుగు సమీపంలో 0.43 సూపాదానం చెబుతూ, బంగినపల్లి, ముసిపడుగు, రామళ్ళకోట యాంబాయి ప్రాంతాలలోను, కర్నూలు పట్టణం-బోలారం మధ్య తుంగభద్ర కృష్ణా నదులవెంట పార్థివ్ యల్, కిల్లూర్‌ల వద్ద పాత్రప్రాంతాలలో పరిశోధన జరుగుతున్నదని కూడా మంత్రి తెలియజేశారు.

హానోయ్ నావికుల విడుదల

అమెరికన్ పర్య

సైగాన్, డిసెంబర్ 16— టాంకిన్ సింధు శాఖలో సంవత్సరక్రితం ఎట్టబడిన ఉత్తర వియత్నాం సివిలియన్ నావికులను నేడు అమెరికా విడుదల చేసింది.

రాష్ట్రేతర ఆంధ్ర సంఘాలకు గ్రాంట్లు

పథకం గురించి పరిశీలిస్తున్నట్టు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 16—రాష్ట్రం వెలుపలవున్న ఆంధ్ర సంఘాలను, విద్య, సాంస్కృతిక కార్యక్రమాలను సంవత్సరక గ్రాంట్లనుంచేసే పథకం గురించి తాను పరిశీలిస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

అందుమూలంగా ఆ సంఘాలకు రెగ్యులర్ ఆదాయానికి హామీ ఏర్పాటుకుంటున్నారు.

అటువంటి రెగ్యులర్ గ్రాంట్లుకు తోడుగా, రాష్ట్రేతర ఆంధ్రులకు నిర్దిష్ట కారణం కోసం అవసరమైనప్పుడు సహాయం అందించే విషయం కూడా ఎప్పుడూ పరిశీలించవచ్చునని కూడా ఆయన ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

తాండూరు నియోజక వర్గంలో ఉపఎన్నిక

డిసెంబరు 27 నామినేషన్లకు ఆఖరు తేదీ

హైదరాబాద్, డిసెంబరు 16 — తాండూరు నియోజక వర్గంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగేఉప ఎన్నికకైనామినేషన్లకు ఆఖరు తేదీ డిసెంబరు 27, పరిశీలన 28 ఉపసంహరణలకు డిసెంబరు 30 వ తేదీలుగా నిర్ణయించినట్టు నేడు విడుదల చేసిన పత్రికాప్రకటనలో తెలుపబేశారు.

అవసరమైతే పోలింగ్ 1969 జనవరి 19 వ తేదీన జరుగుతుంది.

శ్రీ ఎం. చెన్నారెడ్డి రాజీనామా ఇవ్వడం మూలంగా ఈ ఉప ఎన్నిక జరుగుతున్నది,

పెదనందిపాడు వంతెన నిర్మాణం

మంత్రి శ్రీ జె.వి. నరసింగరావుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 16—

నల్లమడ వాగుపై పెదనందిపాడు వద్ద మూడేళ్ళనాడు కూలిపోయిన వంతెన పునర్నిర్మాణానికి నేడు రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి శ్రీ జె వి. నరసింగరావు శంకుస్థాపన చేశారు.

వంతెన నిర్మాణానికి పది లక్షల రూపాయలు వ్యయం కాగలదని అంచనా. వచ్చే ఆర్థిక సంవత్సరం లోపుగా వంతెన నిర్మాణం పూర్తికాగలదని మంత్రి హామీ ఇచ్చారు. అయితే అప్పటివరకు రాకపోకలకు అంతరాయం కలుగకుండా తాత్కాలిక వంతెన నిర్మాణం జరగగలదని ఆయన అన్నారు.

రహదారుల చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఆర్. సత్యనారాయణరావు స్వాగతం చెప్పారు. సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేదూరు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మంత్రి ప్రసంగిస్తూ రాష్ట్రంలో రహదారులకింద 8.70 కోట్ల రూపాయలు వ్యయపరచడం జరిగిందని, వచ్చే నాల్గవ ప్రణాళికలో 18 కోట్ల రూపాయలు వ్యయపరచ సంకల్పించారని అన్నారు.

ముఖ్యంగా శిథిలమైన, శిథిలావస్థలోవున్న వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యంఇవ్వడం జరగగలదని మంత్రి అన్నారు.

జాతీయ రహదారుల పరిస్థితిని గురించి మంత్రి ప్రస్తావించి ఇతర రాష్ట్రాల కంటె మన రాష్ట్రంలో ఈ రహదారులపై రాకపోకల రద్దీ ఎక్కువగా వుందని ఇందుకు కారణం మొత్తం 1440 మైళ్ళ రహదారిలోను మూడింట ఒక వంతుకు మాత్రమే రెండు వైపుల రాకపోకలకు సదుపాయం కలదని అన్నారు.

పెదనందిపాడుప్రాంతం ప్రజల తరపున శ్రీ కె. కోటేశ్వరావు మంత్రికి సన్మాన పత్రంసమర్పిస్తూ, నక్కవాగు, కుప్పగింగి మేకలవాగు, నల్లమడవాగులుకలసి ప్రవహించడంతో 20వదుపుమైళ్ళప్రాంతంలో పంట పొలాలు ప్రతి సంవత్సరం వరదల పాలు అవుతున్నాయని తెలిపారు.

మురుగు కాల్వలను ఏర్పాటు చేయాలని సూచించారు. నాగార్జునసాగర్ నీరు కూడా రావడంతో ముంపుప్రమాదం హెచ్చుగా వుందని ఆయన తెలిపారు. నాగార్జునసాగర్ అయకట్టులోచేర్చి 30 గ్రామాలకు మంచి నీటి సదుపాయం కల్పించాలని, రహదారి సదుపాయాలు కల్పించాలని కోరారు.

పాలవర్రు గ్రామకాంగ్రెసు సంఘం తరపున కూడా సన్మాన పత్రం సమర్పించడం జరిగినది.

శాసనసభ్యులు శ్రీ పి. అంకినీడుప్రసాద్ ప్రసంగిస్తూ వంతెన నిర్మాణం పూర్తిఅయ్యేలోపుగా రాకపోకలకు తాత్కాలిక వంతెన అవసరమని అన్నారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (ఎం. ఎల్. ఎ.) ప్రసంగిస్తూ పెదనందిపాడు స్వాతంత్ర్య ఉద్యమంలో నిర్వహించిన ప్రముఖ పాత్రను పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో రహదారి, ముదుగు నీటి పారుదల సదుపాయాలు కల్పించాలని కోరారు.

శాసన సభ్యులు శ్రీ జి. వెంకటరెడ్డి గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బోనెఫ్‌లు కూడా ప్రసంగించారు.

సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఎతిరాజులు వందన సమర్పణ చేశారు.

ఇండియాకు కెనడా గోధుమ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16—19 05 కోట్ల రూపాయల విలువగల గోధుమలను ఇండియాకు సరఫరా చేయడానికి కెనడా సమ్మతించింది.

గోధుమ ఎగుమతులు త్వరలో ప్రారంభంకాగలవు

సామర్లకోట పంచదారఫ్యాక్టరీ

టన్నుకు వంద

'దుర్భిక్ష ప్రాంతంగా మొత్తం నెల్లూరు జిల్లాకు గుర్తింపు'

రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెసు అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, డిసెంబరు 17—

జిల్లాలోని అన్ని తాలూకాలను దుర్భిక్ష ప్రాంతాలుగా గుర్తించి కరవు నివారణకు శాశ్వత పథకాలను చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మొన్న ఇక్కడ జరిగిన నెల్లూరు జిల్లా కాంగ్రెసు ప్రథమ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

సమావేశంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణరెడ్డి జిల్లా పరిస్థితులను వివరించారు.

సోమశిల ప్రాజెక్టువల అన్ని తాలూకాలలోను సౌకర్యం కలిగేటట్టుగా విస్తరించవలసినదిగా కూడా వీరు తీర్మానించారు.

కాంగ్రెసు భవనానికి "గాంధీ భవనం" అని నామకరణం చేశారు. భవన నిర్మాణానికి ఈ కింద్దివారితో కమిటీని నియమించారు: శ్రీయుతులు రేబాల దశరథరామిరెడ్డి గునుపాటి రామచంద్రరెడ్డి మేనకూరు గోపాలకృష్ణరెడ్డి, అనం సంజీవరెడ్డి, దొడ్ల లక్ష్మీనారాయణరెడ్డి, వేమారెడ్డి ఎంకురెడ్డి.

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి పాల్గొని జిల్లా పరిస్థితులను చర్చించారు.

సాంకేతిక సంస్థలవారి సభ

నెల్లూరు, డిసెంబరు 17— ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్‌వారి తొమ్మిదవ వార్షికోత్సవం 18, 19 వ తేదీలలో నెల్లూరులో జరుపుతారు. 19 వ తేదీ సాయంత్రం టౌన్ హాలులో వార్షికోత్సవం సభ జరుగుతుంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం జరుపుతారు. రాష్ట్ర టెక్నికల్ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ టి. ఎల్. దాస్ అధ్యక్షత వహిస్తారు. శ్రీ ఎం. ఆనందం ఉపన్యాసాలు ప్రదానం కావిస్తారు. శాసనసభ్యులు శ్రీ అన్నదాత సూర్యనారాయణ, శ్రీ పి గరాజు రామకృష్ణయ్య ఉపన్యసిస్తారు.

విద్యార్థి కాంగ్రెసు

నెల్లూరు, డిసెంబరు 17—జిల్లావిద్యార్థి కాంగ్రెసు మహాసభ ఇక్కడి టౌన్‌హాల్‌లో 18వ తేదీ ఉదయం పది గంటలకు జరుగుతుంది. మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభను ప్రారంభిస్తారు. మంత్రులు శ్రీ జె వి నరసింగరావు శ్రీ నలమోతు వెంకురామానాయుడు, శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి, వివిధ శాసన సభ్యులు పాల్గొంటారు.

రాష్ట్ర అగ్రికల్చరల్ లోయర్ సబార్డినేట్సు

20 ఏళ్ళుగా జీతాలు పెరగని వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 17— వృత్తి సంఘాలు తమ సమస్యలను పరిష్కరించుకొనడంలోపాటు ప్రజల అవసరాలను గమనిస్తూ, వారితో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొనాలని వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టరు శ్రీ టి. సత్యనారాయణ కృష్ణాజిల్లా విభాగం ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ లోయర్ సబార్డినేట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ తెలియజేశారు.

ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్ వినతిపత్రం సమర్పిస్తూ, ఫీల్డుమెన్, సబ్-అసిస్టెంట్ డిమాన్‌స్ట్రేషన్ మేస్త్రీలు, కంగర్సు, లాబ్ అసిస్టెంట్ల వేతనాలు గత 20 సంవత్సరాలుగా పెంచలేదని, తక్కిన శాఖల్లో జీతాలు పెంచినట్లుగానే తమ వేతనాలను పెంచాలని కోరారు.

అనుభవంలో నీతి, విజ్ఞానితీలతో పనిచేసే వారికి ఉద్యోగ హోదాలు పెరగలేదని వారికి తగు ప్రోత్సాహం కూడా లభించడం లేదని, కాని అనుభవాన్ని బట్టి ప్రమోషన్లను చేయాలని కోరారు.

విలేజి లెవిల్ వర్కర్లుకు ఇచ్చే విద్యా సౌకర్యాలు తమ శాఖలో పనిచేసే సిబ్బందికి కూడ కలుగ చేయాలని వినతిపత్రంలో తెలియచేశారు.

సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా రెండు వందలమంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీయుతులు రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ ఎ జి. జాన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, రాష్ట్ర సహాయకార్యదర్శి శ్రీడి. బాలగంగాధరరావు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీఎం. అప్పలనాయుడు. వి. సీతారామారావు, ఎస్. రామాంజనేయులు, వి. పూర్ణచంద్రరావు, కె. హరనాథబాబు ప్రభృతులు ప్రసంగించారు.

కృష్ణాజిలా సంఘం కార్యదర్శి శ్రీకె వి. నరశింహారావు వందన సమర్పణం చేశారు.

బెల్లంపల్లి బొగ్గుగని కార్మికుల సమ్మె నిర్ణయం

కొత్తగూడెం, డిసెంబరు 17— గత మార్చి నెలలో అసిస్టెంటు లేబరు కమిషనరు సమక్షాన అంగీకరించిన తమ అభ్యర్థనలను గనుల యజమానులు అవధరణలో పెట్టనందువల్ల సింగరేణి బొగ్గుగనుల బెల్లంపల్లి శాఖ కార్మికులు 27 వ తేదీ నుంచి సమ్మె చేయనున్నారని ఈ గనుల కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బి. కొటగారామ్ తెలియజేశారు.



విజయవాడలో భగత్‌సింగ్ సేవాదళం వారి ఆధ్వర్యాన జరిగిన పొట్టిశ్రీరాములు వర్ధంతి పూజాదికాలను తిలకిస్తున్న మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు

మద్రాసులోని అమెరికా సమాచార శాఖ కార్యాలయంలో సాంస్కృతిక వ్యవహారాల ఆఫీసర్‌గా కొత్తగా నియమించబడిన మిస్ హెలెన్ నెమ్మర్లింగ్

గోపాలపురం సమితికి రెండు బోరింగ్ సెట్‌లు

జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో మంజూరు

కొయ్యలగూడెం, డిసెంబరు 17— గోపాలపురం సమితి ఆఫీసులో జిల్లా డెవలప్‌మెంటు బోర్డు సమావేశం జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మొన్న జరిగినది.

వ్యవసాయాభివృద్ధికి 338 ఎలక్ట్రిసిటీ కనెక్షనను రైతులు ఏ.ఎం.వి. ద్వారా రు. 11,40 వేలను ఎలక్ట్రిసిటీ బోర్డుకు కట్టివేశారు.

గోపాలపురం సమితికి రెండు బోరింగు సెటను ఎలాట్ చేశారు.

గవరవరం మైనర్ ఇరిగేషన్ చెరువులో బోర్‌వెల్ వేయడానికి నిశ్చయించారు.

వాడాలగుంట ప్రజలకు మంచినీటి సౌకర్యంకోసందానికి విద్యుచ్ఛక్తి మోటారు పెట్టడానికి రు. 6,500 లను మంజూరు చేశారు.

భీమవరం మునిసిపల్ బడ్జెట్

కొత్త పన్నుల ప్రస్తావన లేకుండానే కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, డిసెంబరు 17—శ్రీ తటవర్తి నరసింహారావు అధ్యక్షతన మొన్న సమావేశమైన మునిసిపల్ కౌన్సిల్‌లో కార్యదర్శి శ్రీసి. జి. శ్రీరాములు 1969-70 బడ్జెట్టు అంచనాలను ప్రవేశపెడుతూ లోగడ కాంక్షన్ అయి, ఆమలులో వున్న పనులు వినా కొత్త పనులను చేపట్టడానికి సావకాశం లేదని సూచించారు.

కౌన్సిల్‌వారు అంచనాలను చర్చించి, కొద్ది మార్పులతో ఏకగ్రీవంగా ఆమోదించారు.

గత సంవత్సరం ఈ పట్టణానికి రాబడి రు. 21,85,100లు, రానున్న సంవత్సరానికి ఆదాయం రు 20,71,600లు.

గతంలో ఖర్చు రు. 24.96 వేలు కాగా వచ్చే సంవత్సరానికి రు. 24.27 వేలు.

దీనిలో 7.29 లక్షల రూపాయలు ఇదివరకు శాంక్షన్ అయి ప్రారంభించిన పనుల నిమిత్తం, లక్ష రూపాయలు రోడ్ల నిమిత్తం కేటాయించారు.

ప్రస్తుతం ఆమలులో వున్న మంచినీటి పథకానికి రెండు లక్షలు ప్రాథమిక పాఠశాలల భవనాలకు రు 70 వేలు, డ్రయినేజీల నిమిత్తం రు. 75 వేలు, తక్కువ ఆదాయంవచ్చేవారి గృహ నిర్మాణాలకు రు 90 వేలు, మురికి పేటల నిర్మూలనకు రు. 30 వేలు, స్వీపర్సు కాలనీకి రు. 30 వేలను కేటాయించారు.

మొత్తంమీద బడ్జెట్టు అంచనాలు తృప్తికారంగానే వున్నట్టు అందరు అభిప్రాయాలను వెలిబుచ్చారు.

జిల్లా కెమిస్ట్సు, డ్రగ్గిస్సు అసోసియేషన్ రజతోత్సవాలు

భీమవరం, డిసెంబరు 17— పశ్చిమ గోదావరి జిల్లా కెమిస్ట్సు, డ్రగ్గిస్సు అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గంవారు ఇటీవల సమావేశమై అసోసియేషన్ రజతోత్సవాలను భీమవరం పట్టణంలో 29 వ తేదీన జరపడానికి తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు శ్రీ ఐ. భూషణరావు అధ్యక్షులుగా, కేంద్ర డిప్యూటి మంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి ప్రారంభకులుగా, ఇండియా డ్రగ్సు కంట్రోలరు శ్రీ పి. ఎస్. రామచంద్రన్ గ్రంథావిష్కరణ కర్తగా అంగీకరించినట్టు అసోసియేషన్ కార్యదర్శి తెలియజేశారు.

ఉయ్యూరు ప్రాంతం చెరకు అభివృద్ధి మండలి

శ్రీ మల్లెల పద్మనాభరావు చైర్మన్‌గా నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 17— ఉయ్యూరు ఎంబదార ఫ్యాక్టరీ ప్రాంతం చెరకు అభివృద్ధి మండలి చైర్మన్‌గా ఎన్నికయ్యారు శ్రీ మల్లెల పద్మనాభరావును నామినేట్ చేసింది

మండలిలో మిగిలిన నలుగురు సభ్యులు శ్రీ బండి వెంకట కృష్ణయ్య శ్రీ అనుమోలు రామారావు, శ్రీ రాజగోపాలన్, శ్రీ గురుస్వామి.

ప్రజారోగ్య పరిరక్షణకు గోపాలపురం సమితి కృషి

బడ్జెట్టులో రు. 119 వేలు కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, డిసెంబరు 17— పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురం సమితిలో వైద్య, ప్రజారోగ్య పరిరక్షణకోసం బడ్జెట్టులో రు. 1,19,900 లకు కేటాయించారు.

సమావేశం సమితి ప్రెసిడెంటు శ్రీ అల్లూరి సర్వాయుడు అధ్యక్షతన జరిగినది.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. వాసుదేవరావు బడ్జెట్టును ప్రవేశపెట్టారు.

1969-70 బడ్జెట్ ప్రారంభిల్వాలు: రు. 7.55,626లు, ఆదాయం; రు 14,12,400లు ఖర్చులు : 13.58.700లు.

1968-69 సవరణ బడ్జెట్టు ఆదాయం: రు13 99.400లు, ఖర్చులు: రు12,70,800లు

ప్రాథమికవిద్యకోసం రు. 6,37,800లు సాంఘిక సంక్షేమంకోసం రు. 52,500లు, వ్యవసాయం, పశుపోషణకు. రు. 21,200, గ్రామీణ నీటిసరఫరాకు రు. 39,900లు. రహదారులకు రు. 19.500 లు, సాంద్ర వ్యవసాయ పథకానికి రు. 53,600 లు కేటాయించారు.

గిరిజన మహాసభ

కొయ్యలగూడెం, డిసెంబరు 17— ఇక్కడకు సమీపాన వున్న రామన్నగూడెంలో ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా గిరిజన మహాసభ ఆంధ్రప్రదేశ్ ట్రయిబల్ డైరక్టరు శ్రీ పి. కమలా మనోహరరావు అధ్యక్షతన జరిగినది.

సభలో కార్యదర్శి శ్రీ ఎస్.ఎస్. నందా వివేదికను చదివారు.

జిల్లా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరు శ్రీ జాన్ సాగ్, ట్రయిబల్ రీజినల్ శ్రీ వి.ఎన్.కె. శాస్త్రి, శ్రీ మోహనరావు పోలవరం బి.డి.ఓ. శ్రీ బాలకృష్ణారెడ్డి, బుట్టాయగూడెం బి.డి.ఓ. శ్రీ తిరుపతిరాయుడు, శ్రీ ఎన్. ధర్మరాజు, కుమారిఎన్. చినలక్ష్మి ఉపన్యసించారు.

శ్రీ జి. ప్రభాకరరాజు వందన సమర్పణం చేశారు.

గిరిజనులకు సంతర్పణ చేశారు.

ఐలవరం వీవర్సు కోపరేటివ్ ప్రొడక్షన్ సేల్సు సొసైటి

విజయవాడ, డిసెంబర్ 17—ఐలవరం వీవర్సు కోపరేటివ్ ప్రొడక్షన్, సేల్సు సొసైటి లిమిటెడ్ కార్యవర్గ ఎన్నికలు ఈ నెల 12 వ తేదీన జరిగినవి.

శ్రీయుతులు పంచమర్తి వెంకట మోహనరావు కౌతరపు చేబుగోపాలరావు, బట్టు రత్తయ్య జొన్నాదల వెంకట్రావు, పంగర లక్ష్మయ్య ఆకురాతి వీరరాఘవయ్య మాదర్ల కొండయ్య ప్రభృతులు ఎన్నికయినారు.

బాలికలలో విద్యాభిరుచి పెంపుదలకు దోహదం

నూతక్కిలో మంత్రి నరసింగరావు విజ్ఞప్తి

ఉన్నత పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, డిసెంబరు 17—

పాఠశాలలలో విద్యార్థినుల సంఖ్య పెరగవలెనని, బాలికలలో విద్యపట్ల అభిరుచిని పెంపొందింప చేయవలెనని మంత్రి శ్రీ నరసింగరావు నూతక్కి సభలో విజ్ఞప్తిచేశారు.

మంగళగిరి సమితి నూతక్కి అనపోతన జిల్లా పరిషత్తు హైస్కూలు నూతన భవనానికి నిన్న ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గృహాలు, రహదార్లశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రారంభోత్సవం చేశారు.

గుంటూరు జిలాలో వున్నత విద్యకు ఎక్కువ అవకాశాలు వుండడం సంతోషమే కాని, విద్యావంతుల శాతం 27 మాత్రమేఅని ఎక్కువ మంది విద్యావంతులు కావలెనని, ప్రజాస్వామ్యం సుస్థిరంగా వుండవలెనంటె విషయపరిజ్ఞానంగల విద్యావంతులు కావలెనని, ఎవరు ఏరంగంలో వున్నా అందరు పిల్లలను బడికి పంపే బాధ్యత సుగుర్తించవలెనని ఆయన అభిభాషించారు.

శాసనసభ్యులు శ్రీ తులాబందుల నాగేశ్వరరావు అధ్యక్షోపన్యాసంలో పాఠశాల అభివృద్ధిని వివరించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేదూరి నాగేశ్వరరావు చదువులు కేవలంఉద్యోగాల కోసం కాదని, అందరు విద్యావంతులై వ్యవసాయ రంగంవట్ల దృష్టిని కేంద్రీకరించవలెనని పరీక్ష ఫలితాలను ఎక్కువ శాతంలో సాధించడానికి ఉపాధ్యాయులు చేసే కృషి ప్రశంసనీయమని అన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ప్రసంగిస్తూ,లింక్ రోడ్లను,ప్రవ్వం తీసుకొని బాగుచేయనున్నదని తెలియజేశారు.

పంచాయతీ సరపంచు శ్రీ కళ్ళం లక్ష్మిరెడ్డి శ్రీ జె. వి. నరసింగరావుకు సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ, మంగళగిరి - తెనాలి రోడ్డును ఆర్. బి. వారు స్వాధీనం చేసికొనే కాలు రోడ్డు వేయవలెనని, "ఆంధ్ర రత్న పంపింగ్ స్కీము" కుంచనపల్లివద్ద పడిన గండిపిద వంతెనను నిర్మించి, ఈ ప్రాంతంలో విరివిగా పండే కూరగాయలు, అరటి, పసుపు, చెరకు మొదలయినవాటిని ఇతర పెద్ద పట్టణాలకు సరఫరా చేయడానికి తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు.

కొండ్రుపాడుకు విద్యుద్దీపాలు

గుంటూరు, డిసెంబరు 16— ప్రత్తిపాడు సమితికి చెందిన కొండ్రుపాడులో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిగినది. శ్రీ కట్టా సుబ్బారావు స్వాగతం పలికారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు తమ అధ్యక్షోపన్యాసంలో గుంటూరు జిల్లాలోని 1,020 గ్రామాలకు 390 గ్రామాలలోనే విద్యుద్దీపాలు వున్నాయని చెప్పడించారు.

శాసనసభ్యులు శ్రీ మన్నె చినసాగయ్య ఉపన్యసిస్తూ జిల్లాలో లింక్‌రోడ్లను నిర్మించవలెనని, అభివృద్ధి మండలాలకు ఎక్కువ నిధులను ప్రభుత్వం కేటాయించవలెనని కోరారు.

జిలా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేసిన పిదప ప్రసంగిస్తూ, ప్రభుత్వం తలపెట్టిన నిర్మాణాత్మక కార్యక్రమాలకు జిల్లాలో అనధికార ప్రముఖులు సహకారం ఇవ్వడం ముదావహమన్నారు.

అధికోత్పత్తి

గుంటూరు, డిసెంబరు 17— బాపట్ల తాలూకా పర్చూరు తాడిపర్రుకు చెందిన శ్రీ పద్దినేని సీతారామయ్య ఈ సంవత్సరం "ఐ. ఆర్ 8" వరి వంగడం పంట బాగా దెబ్బతిన్నప్పటికి ఆయన స్వయంగా కృషి చేసి ఎకరాకు 35 బస్తాలను పండించారు. ఇంత పంట ఈ ప్రాంతంలో ఎక్కడ పండలేదని అనుకొంటున్నారు.

మంత్రికి విజ్ఞాపన

గుంటూరు, డిసెంబరు 17— ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధ శాఖమంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావుకు బాపట్లతాలూకా యాజలి ఫిర్కా గ్రామాల ప్రజలు వినతిపత్రాన్ని సమర్పిస్తూ గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోని కొన్ని తాలూకాలను విడదీసి ఒంగోలును జిల్లాగా చేయనెంచినట్లు వింటున్నామని, బాపట్లతాలూకాలోని యాజలి ఫిర్కాను మాత్రం గుంటూరు జిల్లాలోనే వుంచవలెనని అభ్యర్థించారు.

రచయితకు సన్మానం

గుంటూరు, డిసెంబరు 17— ప్రముఖ రచయిత శ్రీ అడివిస్టుకు మొన్న ఇక్కడి శ్రీ ఏకా దండయ్య ఎంటులు హాలులో శ్రీ వెంకటేశ్వర కళావికేతన్‌వారు సన్మానం చేశారు. సభకు శ్రీ సి వి.ఎస్. దాస్ అధ్యక్షత వహించారు, కొండ్రు శ్రీ ఎం.వి.ఎస్. నరసింహారావు స్వాగతం పలికారు.

సభలో శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య ఉపన్యసిస్తూ, కథ, నాటక రచయితగా శ్రీ అడివిస్టు కృషి పలించినదని ప్రశంసించారు. నేటి సమాజంలో రచయితను ఆదరించే స్వభావం తగ్గిపోయినదని ఆయన అన్నారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ అడివిస్టు ప్రత్యుత్తరమిస్తూ కొందరు నిరుత్సాహపరచినా,ధైర్యంతో రచనలు సాగించానన్నారు.

శ్రీ అడివిస్టు రచించిన "అతిథి", "ఆశ్రయం"నాటక, నాటకాలను ప్రదర్శించారు.

అఖిలపక్ష సమావేశం

గుంటూరు, డిసెంబరు 17—పట్టణంలో బంకులు నిర్మించుకొని చిన్న వ్యాపారాలు చేసికొనే వ్యాపారస్తుల బాధలను చర్చించడానికి ఇటీవల శ్రీ కొత్త వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అఖిల రాజకీయ పక్ష సమావేశంలో బంకువ్యాపారస్తుల ఇబ్బందులను గురించి జిల్లా కలెక్టరు, మునిసిపల్ సెక్రటరీ, మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ వద్దకు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు కన్వీనరుగా రాయబారం వెళ్ళవలెనని తీర్మానించారు.

అఖిల రాజకీయపక్షపు రాయబార వర్గం సభ్యులు : శ్రీ కొత్త వెంకటేశ్వర్లు (కన్వీనరు), శ్రీయుతులు కర్లపూడి రాఘవరావు, కోట్టా వెంకటేశ్వర్లు, ఇరుకులపాటి గోవిందరావు, నల్లమేకుల అప్పారావు,గాదె వీరాంజనేయ శర్మ, లక్కరాజు సూర్యనారాయణ శర్మ, బావలి సూర్యనారాయణ, వింజమూరి రాఘవాచారి, ఎం. కృష్ణమూర్తి, ఎం. ఎన్. చింతలపాటి.

జనసంఘం సమావేశం

గుంటూరు, డిసెంబరు 16— జిల్లా భారతీయ జనసంఘం కార్యవర్గం సమావేశం మొన్న ప్రెసిడెంటు శ్రీ కూనంపూడి విష్ణువర్ధనరాజు అధ్యక్షతన జరిగినది.

ఆంధ్ర స్టేట్ ఎలక్ట్రిక్ బోర్డువారిని పాత పద్ధతులు వినిమయంను బట్టి, పాత రేట్లతోనే విద్యుచ్ఛక్తికి డబ్బు వసూలు పరచవలెనని వీరు కోరారు.

జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ కర్లపూడి రాఘవరావు, శ్రీ బి. రవీంద్రనాథ్, శ్రీ కొర్లిమర్ల వెంకటేశ్వర్లు సమావేశంలో ప్రసంగించారు.

విజయవాడ ఆంధ్ర సాంస్కృతిక సమితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 17—ఆంధ్ర సంస్కృతిని పరిరక్షించుకుంటూ, దానిని పోషించాలని, ఆదర్శమైన కార్యక్రమాలను నిర్వహించడానికి శక్తియుక్తులు సత్ఫలితం కలుగజేయాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు నిన్న ఇక్కడ ఆయన గౌరవార్థం విజయవాడ సాంస్కృతిక సమితి ఏర్పాటుచేసిన సభలో తెలియజేశారు, సమితి గౌరవ అధ్యక్షులుగా వుండడానికి ఆయన అభిమతాన్ని వెల్లడించారు,

సాంస్కృతిక సమితి అధ్యక్షులు శ్రీ సజ్జా కోటి సూర్యప్రకాశరావు చౌదరి, దేవాదాయ శాఖ మంత్రికి స్వాగతం చెప్పి సమితి గౌరవ అధ్యక్షులుగా వుండవలసినదిగా ఆయన్ని కోరారు.

కార్యదర్శి శ్రీ దంటు కృష్ణమూర్తి సమితి ఆశయాలను వివరించారు.

శాసనసభ్యులు డాక్టర్ టి.వి.ఎస్. బల పతిరావు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ సుందర కనకారావు ప్రసంగించారు.

శ్రీ ఉప్పులూరి పల్లికార్జునశర్మ వందన సమర్పణ చేశారు.

లారీ డీకొని ఇరువురు బాలుర దుర్మరణం

కాకినాడలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, డిసెంబరు 17— నిన్న ఇంజనీరింగు కాలేజి సమీపాన లారీ డీ కొన్నందున 15, 17 సంవత్సరాల ప్రాయంగల సోదరులు రమేష్, రామం అనేవారు వెంటనే మరణించినట్టు తెలుస్తున్నది.

నిర్లక్ష్యంగా నడిపినందుకు లారీ డ్రయివరు అవుల సత్తిరాజును అరెస్టు చేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. వెంకటరావు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ పి. సూర్యప్రకాశరావుచే ప్రపంచశాంతికి నిరశన వ్రతం

రాజమండ్రి, డిసెంబరు 17—డెప్యూటీ ఆర్డీవో ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త, పత్రికా రచయిత శ్రీ పాంకోడేటి సూర్యప్రకాశరావు మొన్నటినుంచి ప్రపంచశాంతికి నిరశనవ్రతం ప్రారంభించారు. ఆయన ఈ దీక్షను పదిరోజులపాటు కొనసాగిస్తారు.

శ్రీ వెచ్చా వెంకటరత్నం మృతి

రాజమండ్రి డిసెంబరు 17— శ్రీ వెచ్చా వెంకటరత్నం మొన్న రాత్రి ఇక్కడ స్వగృహంలో మరణించారు.

ఆయన వయస్సు 81 సంవత్సరాలు.

శ్రీ వెంకటరత్నం చందా సత్రం ట్రస్టీల బోర్డుకు అధ్యక్షుడుగాను, బాలభక్త పుస్తక భాండాగారానికి అధ్యక్షుడుగాను, నేషనల్ స్కూల్ కమిటీకి యావజ్జీవ ధర్మకర్త, అధ్యక్షుడుగాను పనిచేశారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కోరుకొండ సైనిక స్కూలు గురించిన డాక్యుమెంటరీ

విజయవాడ, డిసెంబరు 17— ఆకాశవాణి విజయవాడ కేంద్రంనుంచి 19వ తేదీ రాత్రి పదిగంటలకు కోరుకొండ సైనిక పాఠశాలగురించి శ్రీ ఎస్. శంకరనారాయణ రచించిన డాక్యుమెంటరీని ప్రసారం చేస్తారు.

దినవాక్యం

మురికి కూపమైపోయిన పేట

విజయవాడ సీతన్నపేటలోని ఆంధ్ర జిన్నా రోడ్డుకు చేరివున్న మునిసిపాలిటి వారి పాయిఖానా దొడ్లు చాలినన్ని లేనందున స్త్రీలు, పురుషులు "క్యూ"లో గంటల తరబడి నిలుచోవలసి వస్తున్నది.

సీతన్నపేటలో రాఘవమ్మ వీధి, మీసాల వారి సందు, జామి అప్పన్న వీధి, దత్తువారి సందు, నాగంవారి వీధి మొదలయిన వీధులు పట్టిరోడు అవడం వలన మురుగు కాల్వల కంటె రోడు పల్లమవడంవల్ల కాల్వలలో ప్రవహించే బురదనీరు పొంగి రోడు బురదతో నిండిపుండడం, మలమూత్రాదులు రోడ్ల మీదనే విసర్జించడం వలన వీధులు కలుషితమై దుర్గంధంతో నిండి ప్రజలు ఇబ్బంది పడడమేకాక, అనారోగ్యానికి లోనవడం జరుగుతున్నది.

ఈ దుస్థితిని పురస్కరించుకుని 1967 జులై 26వ తేదీన సీతన్నపేట వాస్తవ్యులు విజయవాడ మునిసిపాలిటి స్పెషల్ ఆఫీసరుకు, ఆరోగ్య శాఖాధికారికి మహజరును సమర్పించారు. కాని, ఇంతవరకు ఎవరు తగు చర్యలు తీసికోలేదు. పౌరులకు ఏవిధమైన సౌకర్యాలను కలుగచేయలేదు.

పేటలోని రోడ్లకు మెటల్ వేయించి, రోడ్లమీద వర్షపునీరుగాని ఏ ఇతరనీరుగాని ప్రవహించకుండెబట్టు సిమ్మెంటు బోదెలను కట్టించి మురుగు పోవడానికి తగు మార్గం కలుగచేయవలెనని కోరుతున్నారు.

ప్రస్తుతం వున్న పాయిఖానా దొడను రెండింతలకు పెంచి నీతన్నపేట పౌరులకు సౌకర్యం కలుగచేయవలసినదిగా మునిసిపాలిటి వారిని ప్రార్థిస్తున్నాను.

కొత్తపల్లి నరసింహమూర్తి,
ప్రెసిడెంటు,
శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు సేవాదళం,
సీతన్నపేట, విజయవాడ-3.

హర్యానాలో పార్టీ వ్యవస్థ

ఇటీవల హర్యానాలో జరుగుతున్న సంఘటనలు పార్లమెంటరీ పద్ధతిలో పార్టీ వ్యవస్థ కొనసాగడంవల్ల వచ్చే లోపాలను మరొకసారి ఒడబడిపెట్టాయి. పార్టీ మార్పిడిలో జరుగుతున్న తతంగాలు, ఏదో ఒక విధంగా పంతులు రావాలనే ఆరాటం ప్రజాహితాలను అగౌరవపరచి, కించపరుస్తున్నాయి.

హర్యానా ప్రభుత్వం అక్కడి ప్రజల క్షేమంకోరకా? లేక ముఖ్యమంత్రి పదవి కోసం ఐన్‌లాల్, బి. డి. శర్మ మధ్య స్పర్థలు, సంఘర్షణకా?

పార్టీ తత్వంవల్ల పీర్కపడుతున్న అవ్యవస్థనిలికి పరిష్కారమార్గం పార్టీ రహితమే.

హర్యానా గవర్నరు పార్టీ ప్రాపులతో ప్రమేయం లేకుండా అసెంబ్లీలోని 79 మంది సభ్యులను సమావేశపరచి "సెకండ్ బ్యాలెట్" పద్ధతి ప్రకారం సభానాయకుని ఎన్నిక జరిపించాలి.

ఇద్దరికంటే ఎక్కువమంది పోటీ చేసినప్పుడు అందరికంటే తక్కువ ఓట్లు వచ్చినవారిని పోటీనుంచి తీసివేస్తూ తరిగి ఎన్నిక జరిపితే చివర ఎవరో ఒకరికి పూర్తి మెజారిటీ వస్తుంది. శాసనసభ్యులందరు ఓటింగులో పార్టానే సంప్రదాయాన్ని నెలకొల్పాలి.

ఆ విధంగా ఎన్నికయిన సభానాయకుని గవర్నరు రాజ్యాంగంలోని 164 వ సెక్షన్ ప్రకారం ముఖ్యమంత్రిగా నియమించాలి.

పార్టీ జిల్లాకులు, విప్పులు అనే పాత సంప్రదాయాలను రద్దుచేసి ప్రతి విషయంలోను స్వేచ్ఛగా చర్చ జరిపి, స్వేచ్ఛగా ఓటువేసే సంప్రదాయాన్ని నెలకొల్పాలి.

మంత్రివర్గం ప్రవేశపెట్టే తీర్మానాలను అసెంబ్లీ సవరించినా, విరాకరించినా దానిని విశ్వాస రాహిత్యంగా పరిగణించరాదు, విశ్వాసరాహిత్య తీర్మానం ప్రత్యేకంగా నూటిగా రావాలి.

శాసనసభలను పార్టీ రహితం చేయడంతోపాటు ప్రజాప్రతినిధుల ఆవరణకు విరాడంబరత కూడా తోడైతే ప్రభుత్వం స్థిరంగా ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయగలదు.

హర్యానాలో చెందినే ఇలాంటి మార్పు వస్తే, పశ్చిమ బెంగాల్, బీహారు, ఉత్తర ప్రదేశ్‌లో రానున్న మధ్యంతరం ఎన్నికల దృష్ట్యా దేశానికి ఆదర్శవంతమైన ఉదాహరణగా ఉండగలదు.

గో రా,
నాస్తిక కేంద్రం, విజయవాడ.

ఆకాశవాణి

గురువారం, డిసెంబర్ 19

విజయవాడ

357 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం-ప్రసార విశేషాలు. 6.40 అంగ్లములోవార్తలు 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 8.15 అంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికులకార్యక్రమం, 1.30 అంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంల

రైలు ప్రమాదాల దర్యాప్తు సంఘం

సికిందరాబాద్‌లో సాక్ష్యాల సేకరణ

హైదరాబాద్, డిసెంబరు 17— రైలు ప్రమాదాల దర్యాప్తు సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఎస్. వాంచూ, సభ్యులు శ్రీయుతులు పి. సి. బద్వార్ ఎస్, ఎస్. వాసవదా, రైల్వే రక్షణాధికారి పి. టి. విజారా మూడు రోజుల సందర్శన నిమిత్తం 12వ తేదీన సికిందరాబాద్ వచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్ ఇతర సీనియరు అధికారులు, మూడవ తరగతి సిబ్బంది సాక్ష్యాన్ని వారు రికార్డుచేశారు.

సిగ్నల్ ఇంజనీరింగ్, ఇలెక్ట్రికల్ కమ్యూనికేషన్లు, భారతీయ రైల్వే పారశాల, లాల్‌గుడాలోని లోకో వర్క్‌షాపులను కూడా వారు సందర్శించారు.

ఔరంగాబాద్, మన్మాడ్ మధ్య రైలు పట్టాలను వారు తనిఖీచేశారు.

దగా చేయబోయిన రవాణా సంస్థ

నిఘా శాఖాధికారులచే మోసం పట్టివేత

("ఆంధ్రజ్యోతి" పత్రికవిది)

హైదరాబాద్, డిసెంబరు 17— ప్రయాణాన్ని ఒక ట్రాన్సుపోర్టు కంపెనీ ఎలా మోసంచేసిందో రాష్ట్ర నిఘాశాఖ శాఖ వివేదికలో ప్రకటించారు.

తన కొటేషన్లు తక్కువైనవిగా తనబడ్డదానికి అదృశ్య సంస్థల తరపున ఈ ట్రాన్సుపోర్టు కంపెనీ పబ్లిక్ వర్క్సు శాఖకు ఎక్కువ మొత్తాల కొటేషన్లు పంపినది

నిఘాశాఖ దర్యాప్తు జరిపి కేసునుదాఖలు చేసిన నిమ్మట ఈ సంస్థను "బ్లాక్‌లిస్టు"లో చేర్చారు.

విపణివీధి

విజయవాడ, డిసెంబర్ 17—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రామ్	552.00
10 గ్రాములు	5.60

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380.00
పాలకొల్లులో	360.00
అమలాపురంలో	340.00

ధాన్యం (కొత్తవి)

అక్టోబర్ 100 కి.గ్రా.	—
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్టోబర్	100.00
నెంబర్లు	118.00

అపరాలు

కందులు	80.00
మినుములు	90.00
పెసలు	80.00
శనగలు	80.00
వేరుశనగ కాయ	95.67
వేరుశనగ పప్పు	147.50
వేరుశనగ నూనె	311.20

క్రీడాభిరామం

అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు ఆంధ్రజట్టు

కెప్టెన్‌గా ఆంధ్ర లయోలాకాలేజీకి చెందిన శ్రీ జి. సింగయ్య నియామకం

విశాఖపట్నం, డిసెంబరు 17—

మద్రాసులో 19 వతేదీనుంచి ప్రారంభం కానున్న అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్ర జట్టుకు ఆంధ్ర లయోలాకాలేజికి చెందిన జి సింగయ్య నాయకత్వం వహిస్తారు.

ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలకుచెందిన జి రామమూర్తి వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు.

ఆంధ్ర జట్టుకు ఈ క్రింది క్రీడాకారులను ఎన్నిక చేశారు.

పి. మల్లికదేవ్, ఎం. ఎస్. రవికుమార్ (సి ఆర్. కాలేజి, కాకినాడ). ఎస్.వి.రమణరాజు, వి.వి.ఎస్.ఎస్.రాజు, బి. వెంకటేష్. డి. జి. కె. శర్మ (ఆంధ్ర మెడికల్ కాలేజి విశాఖపట్నం) నవీన్‌కుమార్, మురాడా. ఎస్. ఎస్. చలం, ఎస్. ఆర్. ఎస్. మణి (మిసెస్ ఎ. వి. ఎస్. కాలేజి). బి. టి. రాజు, జె సి. రాజేంద్రప్రసాద్ (ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలు). కె. భాస్కరరెడ్డి (గుంటూరు మెడికల్ కాలేజి). జె నరేంద్రనాథ్ (హిందు కాలేజి గుంటూరు). ఎమ్. బి. ఎస్. పాత్రుడు (వి. ఎస్. కె కాలేజి వాల్తేరు.)

స్టాండ్ బైలు: బి. బి, వి. రాజు (ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీలు). ఆర్. రత్నాజీ (ఎమ్. ఆర్. కాలేజి, విజయనగరం). బి. రామకృష్ణ (ఆంధ్ర మెడికల్ కాలేజి. విశాఖపట్నం.)

ఆరు వికెట్లతో హైదరాబాద్ జట్టు విజయం

దక్షిణ మండలం రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్ ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 17—ఇక్కడ మూడు రోజులుగా జరిగిన సౌత్‌జోన్ రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లో విన్న ఆఖరి రోజున హైదరాబాద్ జట్టు ఆరు వికెటతో మద్రాసుపై ఘనవిజయాన్ని సాధించింది.

వంద నిమిషాల కాలంలో ఇంకా 57 పరుగులు చేయవలసి యుండగా హైదరాబాద్ జట్టుకు ఈ విజయం లభించింది.

టీ విరామ సమయానికి ఎనిమిది నిమిషాల ముందుగా మద్రాసు జట్టు తమ రెండవ ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది.

సత్యేందర్ 78 పరుగులను చేశారు. అయితే అతని సహచరులలో రాజగోపాల్ (27) తప్ప, తక్కినవారందరూ జయసింహ ధాటికి తట్టుకొనలేకపోయారు.

దక్షిణ మండలంలో తమ మ్యాచ్‌లను హైదరాబాద్ జట్టు పూర్తిచేసింది. మొత్తం హైదరాబాద్‌కు 29 పాయింట్లు లభించాయి తొలుత ఛాంపియన్‌షిప్ చీపాక్‌లో జరిగే మ్యాచ్‌లో నిర్ణయించడం జరుగుతుంది. శనివారంనాడు చీపాక్‌లో మైసూరు మద్రాసులు తలపడతాయి.

స్కోరు వివరాలు:

మద్రాసు: (మొదటి ఇన్నింగ్స్) 196

హైదరాబాద్: (మొదటి ఇన్నింగ్స్) తొమ్మిది వికెట్లకు 284 డిక్లేర్డ్

మద్రాసు (రెండవ ఇన్నింగ్స్):- 144 పరుగులు.

హైదరాబాద్ (రెండవ ఇన్నింగ్స్):- పయ్యాడ్ అలీద్ అలీ రనౌట్ 8, జయంతిలాల్ 9, అబ్బాస్ అలీబేగ్ 25, ఎటోడీనవాబ్ నాటౌట్ 7, ఎమ్. ఎల్. జయసింహ 4, సంతోషరెడ్డి నాటౌట్ 5. ఎక్స్‌ట్రా 0, మొత్తం: నాలుగు వికెటకు 58.

వికెట్ల పతనం:- 1-12, 2-41, 3-42, 4-46

బౌలింగ్:- పి. కె. భాస్కర్ 8-1-0-34-3 నజాం హుస్సేన్ 2 0-9-0, ఎస్. వెంకట్రాఘవన్ 6-1-15-0.

బాజిం హుస్సేన్ మెమోరియల్ బాడ్మింటన్ పోటీలు

రెండవరోజు ఫలితాలు

విజయవాడ, డిసెంబర్ 17—విన్న బాజిం హుస్సేన్ మెమోరియల్ బాడ్మింటన్ టోర్నమెంటు రెండవ రోజు పోటీలకు ప్రధాన అతిథిగా కృష్ణా రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు శ్రీ వి. ఎస్. ఎస్. శాస్త్రి హాజరయ్యారు

మ్యాచ్‌ల ఫలితాలు:

ఉదయం జరిగిన మ్యాచ్‌లు: హైదరాబాద్ జట్లు 29-28, 29-22 స్కోరుతో ఏలూరును ఓడింపగా, కొత్తగూడెం 27-29, 29-18, 29-17 తో హైదరాబాద్ సెంట్రల్ వర్క్‌షాప్‌ను ఓడించారు.

మహబూబ్‌నగర్ జట్టు 29-22, 29-22తో కరీంనగర్ జట్టుపై గెలుపొందగా, రీజినల్ వర్క్‌షాప్ విజయవాడ జట్టు 29-24, 29-9 తో హైదరాబాద్‌పై గెలుపొందడం జరిగింది.

సాయంత్రం జరిగిన మ్యాచ్‌లు: విజయవాడ ఆసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసు జట్టు 29-26, 29-25తో మహబూబ్‌నగరేను ఓడింపగా కొప్పూరుజట్టు 28-29, 29-20, 29-16 తో హైదరాబాద్‌ను ఓడించింది.

మచిలీపట్నం జట్టు 29-16 29-21తో విజయవాడ రీజినల్ వర్క్‌షాపును ఓడించింది. కొత్తగూడెం జట్టు 29-7, 29-17తో భీమవరంపై గెలుపొందడం జరిగింది.

కృష్ణా జిల్లా ఉపాధ్యాయుల క్రీడలలో ఆంధ్ర నలంద ఓరియంటల్ స్కూల్ గెలుపు

గుడివాడ, డిసెంబరు 17— స్థానిక ఎస్. పి ఎస్. మునిసిపల్ హైయర్ సెకండరీ స్కూలులో జరిగిన కృష్ణాజిలా ఉన్నత పాఠశాలఉపాధ్యాయుల క్రీడలలో గుడివాడకు చెందిన ఆంధ్రనలంద ఓరియంటల్ స్కూలు ఉపాధ్యాయులు గెలుపొందారు.

ఈ నెల 9, 10 తేదీలలో జరిగిన ఈ క్రీడలలో శ్రీ ఎస్. రాజబాబు చూపిన నైపుణ్యాన్ని పలువురు ప్రశంసించారు.

పోరంకిలో చెడుగుడు, బ్యాడ్మింటన్ పోటీలు

పోరంకి, డిసెంబరు 17— స్థానిక గ్రామాభ్యుదయ సమితి ఆధ్వర్యాన కృష్ణా జిల్లా సాయంతో ఇక్కడ వచ్చేనెల 12నుంచి 17వ తేదీవరకు సీనియర్, జూనియర్లకు చెడుగుడు, సీనియర్లకు బాల్‌బ్యాడ్మింటన్ ఆటలపోటీలను నిర్వహిస్తారు. పాల్గొనదలచినవారు తమ దరఖాస్తులను వచ్చేనెల అయిదవ తేదీలోగా పంపవలసి వున్నది.

చిన వాల్తేరులో అగ్నిప్రమాదం

200 ఇండ్లు దగ్ధం

హైదరాబాద్, డిసెంబర్ 17— విశాఖపట్నంజిల్లా చిన వాల్తేరువద్ద మొన్న ఆదివారంనాడు ఒక కొలిమిలో నుంచి వచ్చిన నిప్పురవ్వవల్ల దాదాపు రెండు వందల ఇండ్లు దగ్ధమైనట్టు అధికార వార్తలు తెలుపుతున్నాయి

విపరీతంగా వీస్తున్న గాలివల్ల మంటలు విస్తృత మయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవ్వరూ మరణించలేదు.

'త్యాగమూర్తులకు ప్రపంచంలో స్థానం'

పొట్టి శ్రీరాములు వర్ధంతి సభలో మంత్రి రామలింగరాజు కైమోడ్పు

("ఆంధ్రజ్యోతి" పత్రికవిది)

విజయవాడ, డిసెంబరు 17— త్యాగాలు చేసిన వీరులకు మాత్రమే ప్రపంచంలో స్థానమున్నదని, ఆంధ్రప్రదేశ్ ఆవతరణకు 58 రోజులపాటు నిరాహారదీక్ష కొనసాగించి, హారతికర్పూరంలా తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని ఆయనకు యావన్మంది ఋణపడివున్నారని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ మంత్రి శ్రీ పొట్టి శ్రీరాములవర్ధంతి సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

భగత్‌సింగ్ సేవాదళం అధ్యక్షులు శ్రీ నూకల రామారావు మంత్రికి స్వాగతం చెప్పి నూతన వస్త్రాలిచ్చి సత్కరించారు. వినతి పత్రం సమర్పిస్తూ పట్టణంలో శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని నెలకొల్పుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఆ యన వర్ధంతినాడు నెలపుదినంగా ప్రకటించాలని ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేయాలని కోరారు.

శ్రీయుతులు వచ్చిపుడుసు వెంకటసుబ్బారావు, డాక్టర్ టి. వి ఎస్. శరవతిరావు, వై. వి. రాఘవరావునాయుడు, ప్రభాకర కృష్ణభగవాన్, దంటు కృష్ణమూర్తి, కొలిశెట్టి హనుమయ్య, మల్లెల శ్రీరామమూర్తి ప్రభృతులు అమరజీవి జీవితాన్ని వివరించారు.

శ్రీ ఉప్పులూరి మల్లికార్జునశర్మ వందన సమర్పణం చేశారు.

సభానంతరం "బాలనాగమ్మ" నాటక ప్రదర్శనం జరిగినది.

రాజమండ్రి

రాజమండ్రి, డిసెంబరు 17— పొట్టి శ్రీరాములు వర్ధంతి ఉత్సవం ఇక్కడి వాణిజ్యమండలి కార్యాలయంలో శ్రీఉప్పల పాటి గంగాధరం అధ్యక్షతన జరిగింది.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం, విశాలాంధ్ర నిర్మాణానికి, తెలుగువారి సమైక్యతకు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన అసామాన్యమైన త్యాగం గురించి శ్రీ యుతులు సంపత్ కుమార్‌బింగ్, దాసరి సుబ్బారావు, దొంతల తాతారావు, ఆర్. బి, పెండ్యాల, జి. ఎస్. ఆర్. ఆంజనేయులు మున్నగువారు మాట్లాడారు.

సిటీ కాంగ్రెసు ఆఫీసులో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విజయవాడ, డిసెంబరు 17— మొన్న ఇక్కడి సిటీ కాంగ్రెసు కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 16 వ వర్ధంతి జరిగినది. సిటీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. రాఘవరావు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండలి కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు. కార్యకర్తలు శ్రీ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలను వేశారు.

కార్యదర్శి శ్రీ కోట సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీయుతులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు నందిరాజు శివరామకృష్ణయ్య, మహమ్మద్ యాసీన్, గుండు వెంకట సూర్యారావు శ్రీ శ్రీరాములు జీవిత విశేషాలను తెలిపారు.

పూర్ణానందంపేట

విజయవాడ, డిసెంబరు 17— అమరజీవి పొట్టి శ్రీరాముల 16 వ వర్ధంతి సందర్భంగా మొన్న ఇక్కడి పూర్ణానందంపేట కాంగ్రెసు సేవాదళం శ్రీ ముద్దం సుబ్బయ్య అధ్యర్యాన సభ జరిపినది. శ్రీయుతులు దాసా వెంకటేశ్వరరావు, చల్లగుండ రాఘవయ్య, మందపాటి చిన్న సూర్యనారాయణ, అత్తులూరి శంకరరావు గజ్జలకొండ నాగయ్య ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ దాసా హనుమంతరావు తొలుత స్వాగతం పలికారు.

తిరుపతి వ్యవసాయ కళాశాల నూతన భవనానికి శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 17— ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విద్యాలయానికి చెందిన శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నూతన భవనానికి 28 వ తేదీన తిరుపతిలో ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ కళాశాల నూతన పసుపు గృహ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు

రాజేంద్రనగర్ వద్ద గల రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం ఆవరణలోని వ్యవసాయ కళాశాల కొత్త భవనానికి కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ పోతుకూచి సాంబశివరావుకు సన్మానం

హైదరాబాద్, డిసెంబర్ 17—ఆంధ్ర విశ్వసాహితి, నవ్యసాహితి సమితి ఆధ్వర్యాన నారాయణగుడా వై.ఎం.సి ఎ లో ఇటీవల హరిజన్ తదితర తూర్పు ఆఫ్రికా దేశాలను సందర్శించి వచ్చిన శ్రీ పోతుకూచి సాంబశివరావును సన్మానించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు నవ్యసాహితీసమితి అధ్యక్షులు శ్రీ పి వి. రాఘవరావు అధ్యక్షత వహించారు.

గోపిసెట్టి వెంకటరత్నం అల్యూమినియం మరియు బ్రాస్‌వేర్ మాన్యుఫేక్చరర్స్: విజయవాడ.

తేది. 14-12-1968.

దర్యాప్తు నోటీసు

రెఫరెన్సు: గోపిసెట్టి వెంకటరత్నం అల్యూమినియం మరియు బ్రాస్ వేర్ మాన్యుఫేక్చరర్స్, విజయవాడకు చెందిన మొత్తం 24 గురు పనివారికి వ్యతిరేకంగా 7-12-1968 నాడు యివ్వబడిన చార్జి షీటు.

(2) పరదు 24 మంది పనివారు వారి రిజిష్టర్డు ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మంచినచెట్టి లక్ష్మణరావు ప్రాతినిధ్యముగ సబ్మిట్ చేసిన ది.9-12-1968 తేదీ గల సమాధానం. (ఎక్స్‌ప నేషన్)

పరదు 24 మంది పనివారు వారిపైగల ఆరోపణలకు యిచ్చిన సమాధానము చాలా సంతృప్తికరమైనదిగాను, అసంతృప్తిగాను వున్నది. అందువలన పైన పేర్కొనబడిన మాన్యుఫేక్చరర్ యొక్క వర్క్‌షాపు ఆవరణలో ది 21-12-1968 తేది ఉదయం గం. 11 లకు వారిపై దర్యాప్తు జరపాలని నిర్ణయింపడమైనది మేనేజింగు పార్టనర్ శ్రీ గోపిసెట్టి వెంకటరత్నం దర్యాప్తు అధికారిగా వ్యవహరిస్తారు.

క్రింద సుదిహరించబడిన పేర్లుగల పనివారలంతా వ్యక్తిగత దర్యాప్తు నిమిత్తం దర్యాప్తులమునకు హాజరుకావలెనని తెలియపర్చడమైనది. దర్యాప్తునందు మేనేజిమెంటు యొక్క సాక్షులు పరిక్షీంపబడుదురు వారిని క్రాస్ ఎక్షీక్షీ చేయుటకు పనివారు అనుమతింపబడుదురు సదరు దర్యాప్తులో ఉపయోగపడే నిమిత్తం ఫ్యాక్టరీలోని తమ సహ పనివారి యొక్క సహాయం పొందుటకు వారు అనుమతింపబడుదురు. దర్యాప్తులో తమ డిఫెన్సు నిమిత్తం పనివారు ఏ విధమైన సాక్ష్యాలైనను లేక ఎత్రాలైనను ప్రొడ్యూస్ చేయవచ్చును. ఒకవేళవారు పైన చెప్పిన తేదీన దర్యాప్తుకు హాజరుకాని ఎడల వారి పరోక్షములో పరిష్కారమగును. మరియు వారి పరోక్షమున సాక్ష్యము రికార్డు చేయబడును. సదరు రికార్డు చేయబడిన సాక్ష్యముపైననే సదరు విషయం పరిశీలింపబడగును.

1. శ్రీ పి పోరిపిల్లి.
2. శ్రీ ఎ. అప్పలస్వామి.
3. శ్రీ బి కృష్ణ.
4. శ్రీ పిహెచ్. మూసలయ్య.
5. శ్రీ బి రవణ.
6. శ్రీ కె. అదినారాయణ.
7. శ్రీ జె సీతారాములు.
8. శ్రీ బి తాతప్పాయి.
9. శ్రీ బి. అప్పలస్వామి.
10. శ్రీ పి సోమరాజు.
11. శ్రీ టి. అప్పారావు.
12. శ్రీ జె అప్పారావు.
13. శ్రీ బి నాంబశివరావు
14. శ్రీ పి. అప్పారావు
15. శ్రీ కె కన్నయ్య
16. శ్రీ బి మల్లికార్జునరావు.
17. శ్రీ పిహెచ్. పరశు రాముడు.
18. శ్రీ పి. వెంకటేశ్వర్లు.
19. శ్రీ డి. సూర్యనారాయణ.
20. శ్రీ బి బవరాజు
21. శ్రీ డి సూర్యారావు.
22. శ్రీ డి. సత్యనారాయణ.
23. శ్రీ బి. వెంకటరావు.
24. శ్రీ ఎం. లక్ష్మణరావు.

(సం) జి వెంకటరత్నం,
మేనేజింగు పార్టనరు

డిసెంబర్ 21 విడుదల

కళ్ళారా చూసిన దృశ్యాన్ని కోర్టులో చెప్పినందుకు ప్రతిఫలంగా హత్యగావింపబడిన వ్యక్తి విచిత్ర కుటుంబగాథ

దేవీ ఫిలింస్ సమర్పించు శరవణా స్క్రీన్స్ వారి

విచిత్రసోదరులు

(త్రిడ్డిమన్ కలర్)

దర్శకత్వం: కె. శంకర్

మాటలు-పాటలు: అనిశెట్టి

శ్రీఫిలింస్ విడుదల

టివియస్ వారు అమ్మే విడిభాగాలు చాలా నమ్మకమైనవి

మన్నిక పరీక్ష కావింపబడినది, నిర్వహణ ఖర్చులు బాగా తగ్గుతాయి

Commercial Wheels
Standard Battery
Springs and Leaves
FERODO Brake Linings and Clutch Facings
Automobile Electrical Equipment
MICO Fuel Injection Parts
BANCO-ROYAL Gaskets and Radiators
Lubrication Fittings
Hydraulic Brake System
KAP AUTO PARTS
BORG & BECK Clutch Spares
Compressors and Servos
Valves
DOUBLE Parts
SIRUBBER Engine Mountings and Bushing Kits
ROLON Timing Chains
allite Bulbs
FRITZ Filter Element
Clutch Housings, Brake Drums and King pins
Tie Rod Ends
Fenner Fan Belts
Roller Bearings
Hydraulic Brake Parts
HELLA Horns
NBC Ball Bearings
TEX Wiper arms and Blades

మేము అమ్మే విడిభాగాలు చాలామటుకు వారివారి ప్రత్యేక రంగాలలో నిపుణులచే తయారుకాబడ్డవి. తప్పక బాగా మన్నుతాయి

నిస్సందేహంగా నమ్మండి - టి.వి.యస్

TVS/4695

టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మదురై-తిరుచి తిరునల్వేలి-పుదుక్కోట్టై-శేలమ్-కోయంబత్తూరు త్రివేంద్రమ్

సుందరమ్ మోటార్సు ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-బెంగళూరు శికింద్రాబాదు-విశాఖపట్టణము

మద్రాసు ఆటో సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-బెంగళూరు-విజయవాడ

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2,
Editor : Narla Venkateswara Rao.